# తెలంగాణ కెరటం

TELANGANA KERATAM

తెలుగు దిన పత్రిక

TELUGU DAILY

కామారెడ్డి | శుక్రవారం, | పేజీలు: 08

సంపుటి: 3 సంచిక: 16 | సెప్టెంబర్ 06, 2024 | వెల: రూ.3/-

PUBLISHED FROM HYDERABAD, NALGONDA, KARIMNAGAR, WARANGAL, KHAMMAM, NIZAMABAD, KHAMMAM, ADILABAD, MAHABUBNAGAR, MEDAK.



## ఏఐతో భవిష్యత్కు బలమైన పునాది

- విప్లవాత్మక మార్పులకు గమ్యస్థానంగా హైదరాబాద్
- పారిశ్రామికవేత్తలు, నిపుణులతో కలిసి నూతన ఆవిష్కరణల దిశగా అడుగులు
- ఫ్యూచర్ సిటీ అద్భుత నిర్మాణంలో అందరూ భాగస్వాములు కావాలి.
- సీఎం రేవంత్రెడ్డి పిలుపు అట్టహాసంగా ప్రారంభమైన ఏఐ గ్లోబల్ సమ్మిట్



## భూకబ్జాదారుల్లో అలజడి

- 50 కేసులు.. 96 మంది అరెస్టు.
- పకడ్బందీగా కేసులు
- అరెస్టుల భయంతో రాజీకి.....



కరీంనగర్ క్రైం, సెప్టెంబరు 5: కరీంనగర్‌లో భూకబ్జాలు, ఇతర భూవివాదాలతో మోసాలకు పాల్పడిన ఘటనలపై సీపీ పర్యవేక్షణలో ప్రత్యేకంగా ఏర్పాటైన ఎకనామిక్ అఫెన్సెస్ వింగ్ (ఈవోడబ్ల్యు) దూకుడును పెంచింది. కొన్ని రోజులుగా భూకబ్జాలపై కేసులు, అరెస్టు లేకపోవటంతో అక్రమార్కులు, భూ వివాధాలతో మోసాలకు పాల్పడిన వారు కొంత ఊపిరిపీల్చుకున్నారు. తాజాగా భూకబ్జా, భూ ఆక్రమణ, వివాదాలను సృష్టించి మోసాలకు పాల్పడిన ఘటనల్లో కరీంనగర్ పోలీసులు అరెస్టులు మొదలుపెట్టడంతో అక్రమార్కుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి. ఇటీవల ఒకే ఫిర్యాదుపై 21 మందిపై కేసు నమోదు చేయటంతో ఒక్కసారిగా అలజడిని సృష్టించింది. భూకబ్జాలు, బెదిరింపులు, దౌర్జన్యాలకు సంబంధించి పోలీస్‌కమిషనర్‌కు ఫిర్యాదుల పరంపర కొనసాగుతున్నప్పటికీ కొన్ని రోజులుగా ఎలాంటి కేసులు, అరెస్టులు లేక పోవటం, భూకబ్జాలపె క్రిమినల్ కేసులు, అరెస్టులు తగ్గుముఖం పట్టాయని భావిస్తున్న సమయంలో మళ్లీ అరెస్టులు అక్రమార్కులను ఒక్కసారిగా ఉలికిపాటుకు గురిచేశాయి.

## తెలంగాణలో శాశ్వత నివాసితులు స్థానిక కోటా ప్రవేశాలకు అర్హులే

- స్థానికత నిర్ధారణకు ఎలాంటి మార్గదర్శకాలు లేవు
- వాటిని రూపొందించేందుకు ప్రభుత్వానికి అవకాశమిస్తున్నాం
- ఆ నిబంధనల ఆధారంగానే విద్యార్థులకు సీట్ల కేటాయింపు
- వైద్య కళాశాలల ప్రవేశాలలో స్థానికత వివాదంపై హైకోర్టు తీర్పు



## 6 వేల పోస్టులతో త్వరలోనే మరో డీఎస్సీ

- మరో వారం రోజుల్లోనే డీఎస్సీ ఫలితాలు
- తెలంగాణ నిరుద్యోగులకు ప్రభుత్వం తీపికబురు




## విద్యాసంస్థలకు ఉపాధ్యాయ దినోత్సవ కానుక

- విద్యాసంస్థలకు ఉచిత విద్యుత్ ప్రకటన
- కీలక ప్రకట చేసిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



## చెవుల్లో ఇయర్‌ఫోన్స్‌తో రోడ్డు దాటుతుండగా స్కూల్ బస్సు ఢీకొని వ్యక్తి మృతి

చెవుల్లో ఇయర్‌ఫోన్స్ పెట్టుకుని రోడ్డు దాటుతుండగా వేగంగా వచ్చిన స్కూల్ బస్సు ఢీకొట్టడంతో వ్యక్తి మరణించాడు. ఈ ఘటన దేశ రాజధాని ఢిల్లీలో జరిగింది. ఆగ్రాకు చెందిన 28 ఏళ్ల మనోజ్ కుమార్ ఢిల్లీలోని రంగపురిలో నివసిస్తున్నాడు. చెవుల్లో ఇయర్‌ఫోన్స్ పెట్టుకున్న మనోజ్ కుమార్.. వసంత్ కుంజ్ ప్రాంతంలోని మహిపాల్‌పూర్ ఫ్లైఓవర్ సమీపంలో రోడ్డు దాటాడు.



అదే సమయంలో స్కూల్ బస్సు ఢీకొట్టడంతో అక్కడికక్కడే మరణించాడు.

## జైనూర్ దిగ్బంధం



- అడుగడుగునా తనిఖీలు
- వేయిమంది పోలీసులతో పహారా
- 144సెక్షన్ అమలు, నిలిపివేసిన ఇంటర్నెట్ సేవలు
- జైనూరులోనే అదనపు డీజీ, ఐజీ
- ఇరువర్గాలతో వేర్వేరుగా సమావేశాలు

## రాయపోల్ మండల రెడ్డి జాగృతి అధ్యక్షునిగా గల్వ దయాకర్ రెడ్డి ఎన్నిక



తెలంగాణ కెరటం .రాయపోల్ ప్రతినిధి. సెప్టెంబర్ 5 హోరాయపోల్ మండల రెడ్డి జాగృతి అధ్యక్షులుగా రాయపోల్ మండల కేంద్రానికి చెందిన గల్వ దయాకర్‌రెడ్డి ఎంపికైనట్లు ఆయన పేర్కొన్నారు. గురువారం జిల్లా అధ్యక్షులు దేవుడి నరసింహ రెడ్డి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా దయాకర్‌రెడ్డి మాట్లాడుతూ పేద రెడ్డిల సంక్షేమం కోసం నా వంతు పాత్ర బాధ్యతాయుతంగా పోషిస్తానని, రెడ్డి జాగృతి సంఘం బలోపేతం కోసం కృషి చేస్తానని పేర్కొన్నారు. రాయపోల్ మండల రెడ్డి సామాజిక వర్గానికి చెందిన ప్రజలందరినీ ఏకం చేస్తానని తెలిపారు. నాపై నమ్మకముతో మండల అధ్యక్షులు బాధ్యతలు ఇచ్చిన జిల్లా అధ్యక్షులు దేవుడి నరసింహారెడ్డి, రాష్ట్ర అధ్యక్షులు ఎడ్ల ఉప్పల్ రెడ్డి, వ్యవస్థాపక అధ్యక్షులు బుట్టెంగారి మాధవరెడ్డి అలాగే నా ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు.

## పట్టుబడుతున్న..ఆగని రేషన్ బియ్యం దందను

- చూసి చూడనట్లుగా వివరిస్తున్న అధికారులు.
- వడ్డేపల్లి కేంద్రంగా కొనసాగుతున్న వ్యాపారం..
- ఎల్కంటిలో తాజాగా 53 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత..





తెలంగాణ కెరటం. రాయపోల్ ప్రతినిధి. సెప్టెంబర్ 5 పేదలకు చెందాల్సిన రేషన్ బియ్యం అక్రమార్కులకు వ్యాపారంగా మారింది. అధికారుల అండదండలతో రైస్ మిల్ వ్యాపారుల వ్యాపారం జోరుగా కొనసాగుతుంది. నిత్యం గ్రామాల్లో రేషన్ బియ్యం కొనుగోలు చేసేందుకు వ్యాపారులు పెద్ద ఎత్తున ప్లానింగ్ వేసి మొత్తం బియ్యం చేసిన తర్వాత లారీల ద్వారా తరలిస్తున్న క్రమంలో నమ్మదగిన సమాచారం మేరకు టాస్క్ ఫోర్స్ అధికారులు అక్రమ రేషన్ బియ్యం వ్యాపారం పై ఉక్కు పాదం మోపుతున్నారు. ఇందులో భాగంగానే రాయపోల్ మండలంలోని ఎలుకల్ గ్రామంలో బుధవారం సాయంత్రం 70 ప్లాస్టిక్ సంచులు ఉన్న రేషన్ బియ్యం 53 కింటల్లా. 50 కిలోలుబియ్యాన్ని టాస్క్ ఫోర్స్ అధికారులు స్వాధీనం చేసుకొని బేగంపేట పోలీసులకు అప్పగించారు. గ్రామానికి చెందిన పబ్బ మల్లేశం కిరాణా షాపులో అక్రమంగా నిర్వహించిన బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న బియ్యాన్ని దౌల్తాబాద్ ఎమ్మెలెస్ పాయింట్ గోదాంకు తరలించారు. కాగా గురువారం సివిల్ సప్లయ్ ఉప తాసిల్దార్ రాజిరెడ్డి నేతృత్వంలోని బృందం బేగంపేట పోలీస్ స్టేషన్ వెళ్లి పంచనామా నిర్వహించారు. ఇందులో 70 సంచుల్లో నిర్వహించిన రేషన్ బియ్యం తూకం వేయగా 53 క్వింటాళ్ల 50 కిలోలు రేషన్ బియ్యం పట్టుబడినట్లు ఆయన తెలిపారు. పట్టుబడిన బియ్యం గోదాము తరలించామని. అక్రమంగా తరలిస్తున్న వ్యాపారి పబ్బు మల్లేశంపై కేసు నమోదు చేశామని పేర్కొన్నారు.. అక్రమంగా రేషన్ బియ్యం అమ్మితే చర్యలు తప్పు..పేదలకు చెందవలసిన రేషన్ బియ్యం అక్రమంగా వ్యాపారుల. మరెవరైనా కొనుగోలు చేస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. రైస్ మిల్లు యజమానులు కూడా ఇష్టారాజ్యంగా వవరిస్తున్నారని గ్రామాల వారిగా కొనుగోలు చేసి ఒక దగ్గర నిల్వచేసి ఏజెంట్లు పెట్టుకొని వ్యాపారం సాగిస్తున్నారని దీనిపై చూస్తూ ఊరుకునే ప్రసక్తి లేదని హెచ్చరించారు. రేషన్ బియ్యం అమ్మిన కొన్న కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## బిఆర్ఎస్ కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించిన

### మాజీ మంత్రి బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి



తెలంగాణ కెరటం బాల్కొండ నియోజకవర్గం ప్రతినిధి సెప్టెంబర్ 5: నిజామాబాద్ జిల్లా ఏర్గట్ల మండలంలోని తాళ్ల రాంపూర్ గ్రామానికి చెందిన అశోక్ యాదవ్ తల్లి మృతి చెందిన విషయాన్ని బి.ఆర్.ఎస్. నాయకుల ద్వారా తెలుసుకున్న, మాజీ మంత్రి బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి గురువారం రోజున అశోక్ యాదవ్ బాధిత కుటుంబాన్ని సందర్శించి పరామర్శించారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు.ఆధైర్య పడవద్దని అశోక్ యాదవ్ కు మనోధైర్యం కల్పించారు ఈ కార్యక్రమంలో బి. ఆర్. ఎస్. పార్టీ మండల అధ్యక్షులు ఏ. రాజాపూర్ణనందం, ఏర్గట్ల మండల మాజీ ఎంపీపీ ఉపేంద్ర, మాజీ సర్పంచ్ భాను ప్రకాష్, మాజీ ఎం.పి.టి.సి. మధుసూదన్, తదితరులు పాల్గొన్నారు.

## ఇటీవల కురిసిన భారీ వర్షాలకు మొక్కజొన్న పంటలను పరిశీలించిన



తెలంగాణ కెరటం :రాయపోల్ ప్రతినిధి: సెప్టెంబర్ 5 ఇటీవల కురిసిన భారీ వర్షాలకు మొక్కజొన్న పంటలు భారీగా నష్టం అయ్యాయని రైతులు వాపోయారు గురువారం మండల పరిధిలోని గాజులపల్లి గ్రామంలో వ్యవసాయ అధికారి సాయికిరణ్ తో కలిసి రైతుల మొక్కజొన్న పంటలను పరిశీలించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారీ వర్షాలకు మక్కజొన్న పంట నేల కొరకడంతో రైతులకు నష్టం వాటిల్లిందని తెలియజేశారు పంట నష్టాలను ఎప్పటికప్పుడు పరిశీలించి రైతుల పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు రైతుల పంట చేనులలో నీరు నిల్వ ఉంటే కాల్వల ద్వారా రైతులు తీసేసుకోవాలని తెలిపారు నష్టపోయిన పంటలను ప్రభుత్వానికి తెలియపరుస్తామని వార్తలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఏఈఓ సంతోష్ తో పాటు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పైనియర్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో ఉపాధ్యాయ దినోత్సవం వేడుకలు



తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా క్రైమ్ ప్రతినిధి (సెప్టెంబర్ 05) ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా. విద్యావేత్త, మాజీ రాష్ట్రపతి 'భారతరత్న' సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకోవడం జరుగుతుంది అని స్కూల్ ప్రిన్సిపాల్ జయరాజ్ స్వామి తెలిపారు. అనంతరం ఉపాధ్యాయులు విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

## జడ్పీలో కారుణ్య భర్తీలేవీ?

- ఏడు సంవత్సరాలుగా భర్తీకాని 150పోస్టులు
- కౌన్సిలింగ్‌కు ముందుకు రాని బాధిత కుటుంబాల సభ్యులు
- అటెండర్ పోస్టులు కావడమే వెనుకంజకు కారణం
- జూనియర్ అసిస్టెంట్ పోస్టుల కోసం పట్టు

నల్లగొండ, సెప్టెంబరు 5: జిల్లా పరిషత్ పరిధిలో కారుణ్య నియామకాల పోస్టుల భర్తీలో జాప్యం జరుగుతోంది. స్థానిక సంస్థల ఉద్యోగులు ఎవరైనా మరణించినా, ఆరోగ్య కారణాల రీత్యా ఉద్యోగం చేయలేని పరిస్థితుల్లో వలంటరీ రిటైర్‌మెంట్ తీసుకున్నా సదరు ఉద్యోగి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాల్సి ఉంటుంది. ఈ విధానం అనేక సంవత్సరాలుగా కొనసాగుతోంది. నల్లగొండ జిల్లా పరిషత్ పరిధిలో వివిధ సెక్షన్‌లలో 150పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఆరేడు సంవత్సరాలుగా ఈ పోస్టులు భర్తీ కావడం లేదు. కారుణ్య నియామకాల కోసం దరఖాస్తు చేసుకున్నారు. పంచాయతీరాజ్‌తో పాటు స్థానిక సంస్థల పరిధిలో ఎదైనా ప్రభుత్వ శాఖలో పనిచేస్తూ మరణించిన, వలంటరీ రిటైర్‌మెంట్ తీసుకున్న వారి కుటుంబాల్లో ఒకరికి ఉద్యోగం కల్పించడమే కారుణ్య నియామక లక్ష్యం. సదరు ఉద్యోగి మృతితో వారి కుటుంబాలు వేతనాలు రాక ఆర్థిక ఇబ్బందులు పడుతుంతారు. జడ్పీ, మండల పరిషత్ పాఠశాలల ఉపాధ్యాయులు, ఇతర స్థానిక సంస్థల ఉద్యోగుల వారసులు కారుణ్య నియామకాల భర్తీ కోసం ఎదురు చూస్తున్నారు. ప్రభుత్వ ఉద్యోగి సర్వీస్ కాలంలో మరణిస్తే ఆ వ్యక్తి కుటుంబంలో భార్య, భర్తకు, కుమారుడికి, కూతురికి లేదంటే కుటుంబ సభ్యుల ఆంగీకారం మేరకు వారిలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలి. వారి అర్హత ఆధారంగా మృతిచెందిన ఉద్యోగి తత్సమాన ర్యాంకు ప్రకారం అదేస్థాయిలో ఉద్యోగం లేదంటే తక్కువ స్థాయిలో ఉద్యోగం కల్పించాల్సి ఉంటుంది. ఇది ఉద్యోగుల హక్కుతో పాటు సర్వీస్ నిబంధనలో కూడా ఉంది. అటెండర్ పోస్టులే కారుణ్య నియామకాలకు ఆంటంకం: కారుణ్య నియామకాల భర్తీ నల్లగొండ జిల్లా పరిషత్‌లో కొనసాగు తున్నప్పటికినీ అవి అంతంతా మాత్రమే ఉంటున్నాయి. దీని ప్రధాన కారణం అటెండర్ పోస్టులు మాత్రమే 150పోస్టులు ఉండటం తప్ప ఉన్నత పోస్టులు లేకుండా పోయాయి. అటెండర్ పోస్టుల పట్ల(ఆఫీస్ సబార్డినేట్) మృతిచెందిన కుటుంబ సభ్యుల పిల్లలు లేదంటే ఇతర పెద్దలు విముకత చూపిస్తూ ముందుకు రావడం లేదు. మండల పరిషత్, ఇతర స్థానిక సంస్థల్లో సబార్టినేట్ ఉద్యోగాలు తప్ప మిగతా ఉద్యోగాల్లో నియామక ప్రక్రియను ప్రభుత్వం చేపట్టడం లేదు. గత ప్రభుత్వ హయాంలో నుంచి ఈ నియామకాలు అరకొరగా సాగుతు న్నాయి. ఈ ఉద్యోగాలకు సంబంధించి అంటెండర్ పోస్టు లోనే నియామక ప్రక్రియ చేపట్టడంతో డిగ్రీ, పీజీ, బీఈడీ, ఎంబీఏ, ఎంసీఏ, బీటెక్‌తో పాటు కాస్తా ఆర్థికంగా ఉన్న బా?ధిత కుటుంబాల పిల్లలు లేదంటే వారి కుటుంబ సభ్యు లు అంటెండర్ పోస్టులు కాకుండా జూనియర్ అసిస్టెంట్ పోస్టులను కోరుకోవడం మూలంగా జిల్లాలో నియామకాల ప్రక్రియ ముందుకు సాగడం లేదు. టైపిస్టులు, రికార్డు అసిస్టెంట్‌లు, జూనియర్ అసిస్టెంట్ పోస్టులు కోరుకుంటుండంతో కారుణ్య నియామకాల పోస్టులు భర్తీ కావడంలేదు. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ విరమణ వయస్సును 58 ఏళ్ల నుంచి 61ఏళ్లకు పెంచడంతో గతంలో మాదిరిగా ఖాళీలు కూడా ఏర్పడటం లేదు. కారుణ్య నియామకాల్లో డిగ్రీ అర్హత ఉన్న వారికి జూనియర్ అసిస్టెంట్ పోస్టులు, తెలుగు, ఇంగ్లీష్ హాయ్యర్ ఉత్తీర్ణత ఉన్నవారికి టైపిస్టు ఉద్యోగాలు, పదో తరగతి చదివిన వారికి ఆఫీస్ సబార్డినేట్ ఉద్యోగం ఇస్తారు. జిల్లాలో కారుణ్య నియామకాల కోసం ఎదురుచూస్తున్న వారిలో అత్యధికంగా ఉన్నత విద్యను అభ్యసించిన వారు ఉండటం వారు కోరుకున్న విధంగా పోస్టులు లేకపోవడం సమస్యగా మారింది. కొంతమంది డిగ్రీ పూర్తి చేసే దశలో పిల్లలు సైతం తమకు అటెండర్ బదులు జూనియర్ అసిస్టెంట్ క్యాడర్ పోస్టు కావాలంటూ ఉన్నతాధికారులకు రాతపూర్వకంగా ఆర్జీ పెట్టుకున్నారు. పైస్థాయి కేటగిరి ఖాళీలపై దృష్టి సారించని ప్రభుత్వం ప్రతి ప్రభుత్వ శాఖలోను అటెండర్ పోస్టులను మాత్రమే కారుణ్య నియామకాల కోసం ఖాళీలు చూపిస్తున్న ప్రభుత్వం సబార్డినేట్ పై స్థాయి ఖాళీలను మాత్రం ఖాళీలుగా చూపించకపోవడంతో జిల్లా పరిషత్ పరిధిలో పోస్టుల భర్తీకి తీవ్ర జాప్యం జరుగుతోంది. జిల్లా పరిషత్ అధి కారులు ఈ ఆరేడు సంవత్సరాలుగా కారుణ్య నియామకాల భర్తీ కోసం నోటిఫికేషన్ ఇస్తూ కౌన్సిలింగ్‌కు ఆహ్వానిస్తున్నా వచ్చిన బాధిత కుటుంబ వారసుడు తమకు జూనియర్ అసిస్టెంట్ పోస్టు క్యాడర్ కలిగిన ఉద్యోగం ఇస్తేనే జాయిన్ అవుతామంటున్నారు. ఉన్నత చదువులు చదివి అటెండర్ పోస్టులో జాయిన్ అయితే పదోన్నతి వచ్చే వరకు ఏళ్ల సమయం పడుతుందని, సగం సర్వీస్ పూర్తి అవుతుందన్నా ఆలోచనతోనే అటెండర్ పోస్టులో బాధ్యతలు తీసుకోవడానికి వారసులు వెనకంజ వేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వ కారుణ్య నియామకాల భర్తీ కోసం ఏ విధమైన ఆలోచన చేస్తుదనే దానిపై ఎదురు చూస్తున్నారు. జూనియర్ అసిస్టెంట్ పోస్టులతో పాటు ఇతర పై క్యాటగిరి పోస్టులను భర్తీ చేస్తారా లేదా అనేది చర్చ సాగుతోంది. జిల్లా పరిషత్‌లో 2018 సంవత్సరం నుంచి కారుణ్య నియా మకాలు పూర్తి స్థాయిలో జరగడం లేదు. జడ్పీ కార్యాలయంలో వివిధ హెూదాలో పనిచేస్తూ చనిపోయిన ఉద్యోగుల పిల్లలు, అటు కుటుంబ సభ్యులు ప్రభుత్వానికి ఓ వైపు కోరుతునే మరోవైపు అటెండర్ పోస్టులకు బదులుగా ఉన్నత పోస్టులను కోరుతుండడంతో పెండింగ్ పడుతోంది. ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా పరిషత్‌లో కారుణ్య నియామకాల పోస్టుల భర్తీకి అనేక సార్లు నిర్ణయం తీసుకున్నాం. కౌన్సిలింగ్‌కు పిలిచిన కూడా ముందుకు రావడం లేదు. అటెండర్ పోస్టుల పట్ల వారు విముఖత చూపుతున్నారు. ఉన్నత విద్యను అభ్యసించిన వారు అటెండర్ పోస్టులల్లో జాయిన్ కావడం లేదు. దీంతోనే చాలా కాలంగా కారుణ్య నియామకాలు పూర్తి స్థాయిలో చేపట్ట లేకపోయాం. చనిపోయిన వారి వారసులు ఖాళీగా ఉన్న పోస్టుల్లో జాయిన్ కావడానికి ముందుకు వస్తే నియామకాలను వెంటనే చేపడతాం.




## సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం జిన్నారం మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాల ఆవరణలో ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు.



తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి సెప్టెంబర్ 5: డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకొని సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం జిన్నారం మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాల ఆవరణలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డా సి అంజి రెడ్డి పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ మన దేశానికి ఉపాధ్యాయులు వెన్నుముక సమాజంలో మంచితనాన్ని పెంపొందించి దేశాభివృద్ధికి ఎంతోమంది డాక్టర్లను ఇంజనీర్లను కలెక్టర్లను వ్యవస్థను మొత్తం తయారు చేసేదే ఈ ఉపాధ్యాయ స్థానమని వారు పేర్కొన్నారు సమాజంలో ఒక విశిష్టమైన స్థానమే ఉపాధ్యాయులది సర్వేపల్లి రాధాకృష్ణన్ గారు ఒక సాధారణ ఉపాధ్యాయునిగా మొదలైన తన జీవితం రాష్ట్రపతి వరకు కూడా అంచలంచలుగా ఎదిగారు వారిని స్మరించుకుంటూ ఈరోజు ఉపాధ్యాయ దినోత్సవాన్ని జరుపుకుంటున్నాం ఈ కార్యక్రమంలో సహా ప్రధానోపాధ్యాయులు జగన్మోహన్ రెడ్డి, మధుసూదన్, ఉపాధ్యాయులు సంగారెడ్డి జిల్లా బిజెపి ఉపాధ్యక్షుడు వంగేటి ప్రతాపరెడ్డి, మండల అధ్యక్షుడు జగన్ రెడ్డి ,దుర్గేష్ వీరేష్ నరసింహులు లడ్డు పాల్గొన్నారు.

## 20 కోట్లకు పైగా భారతీయులు క్రియారహిత జీవితాలను గడుపుతున్నారు: అధ్యయనం

20 కోట్లకు పైగా భారతీయులు శారీరక శ్రమ లేకుండా, క్రియారహితంగా జీవిస్తున్నారని, వీరు వారానికి కనీసం 150 ని. వ్యాయామం చేయాలన్న %ఔనూ% ప్రమాణాలను పాటించడం లేదని ఓ అధ్యయనం తెలిపింది. ముఖ్యంగా పట్టణ ప్రాంతాల్లోని బాలికలు శారీరక శ్రమ లేకుండా జీవిస్తున్నారని తెలిపింది. అయితే భద్రతతో కూడిన బహిరంగ స్థలాల కొరత కారణంగా దూరంగా ఉంటున్నారని పేర్కొంది. 2047 వరకు దేశమంతా %ఔనూ% ప్రమాణాల ప్రకారం చురుగ్గా మారితే, ఏటా రూ.15 ట్రిలియన్లకు పైగా %+ఖా%ని పెంచగలదని అధ్యయనం తెలిపింది.

## సాగర్ ప్రాజెక్టు నీటి మట్టం 587.70 అడుగులు



నాగార్జునసాగర్, సెప్టెంబరు 5: నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిండుకుండలా ఉంది. సాగర్ ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి మట్టం 590అడుగులు(312.0450టీఎంసీలు) కాగా గురువారం సాయంత్రానికి 587.80 అడుగులుగా(305.9818టీఎంసీలుగా) ఉంది సాగర్‌కు ఎగువన ఉన్న శ్రీశైలం ప్రాజెక్టుకు ఎగువ నుంచి 96,399 క్యూసెక్కుల వరద వచ్చి చేరుతోంది. శ్రీశైలం ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి మట్టం 885అడుగులు(215.8070టీఎంసీలు) కాగా, ప్రస్తుతం 884.80 అడుగులుగా (213.8878టీఎంసీలుగా) ఉంది. శ్రీశైలం ఒక క్రస్ట్ గేటును 10అడుగుల మేరకు ఎత్తి 27,937 క్యూసెక్కుల నీటిని, శ్రీశైలం కుడి గట్టు జలవిద్యుత్ కేంద్రంలో విద్యుత్‌ను ఉత్పత్తి చేస్తూ 30,708 క్యూసెక్కుల నీటిని, ఎడమ గట్టు జలవిద్యుత్ కేంద్రంలో విద్యుత్‌ను ఉత్పత్తి చేస్తూ 37,116 క్యూసెక్కుల నీటిని సాగర్‌కు వదులుతున్నారు. శ్రీశైలం నుంచి సాగర్‌కు మొత్తం 95,761 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోంది. సాగర్ ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటి మట్టం 590 అడుగులు (312.0450టీఎంసీలు) కాగా ప్రస్తుతం 587.80 అడుగులు (305.9818టీఎంసీలు)గా ఉంది. సాగర్ నుంచి కుడి కాల్వ ద్వారా 8529 క్యూసెక్కుల నీటిని, ప్రధాన జలవిద్యుత్ కేంద్రం ద్వారా 29,476 క్యూసెక్కుల నీటిని, ఎస్ఎల్‌బీసీ ద్వారా 1800 క్యూసెక్కుల నీటిని, వరద కాలువ ద్వారా 600 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. సాగర్ నుంచి మొత్తం 40,405 నీరు విడుదలవుతుండగా ఎగువ నుంచి 95,761 క్యూసెక్కుల నీరు సాగర్‌కు వచ్చి చేరుతుంది.

మేళ్లచెర్వు: పులిచింతలకు ఎగువ నుంచి స్వల్పంగా 57,428 క్యూసెక్కుల వరద కొనసాగుతోంది. ఆదివారం సాయంత్రం 6,41,250 క్యూసెక్కులుగా నమోదైన వరద నీరు సోమవారం సాయంత్రానికి 5,48,050 క్యూసెక్కులుగా నమోదు కాగా మంగళవారం సాయంత్రానికి 4,07,855 క్యూసెక్కులుగా నమోదైంది. మంగళవారం రాత్రి 11 గంటలకు ఒక్కసారిగా లక్ష క్యూసెక్కులకు తగ్గిన వరద బుధవారం సాయంత్రానికి 20వేల క్యూసెక్కులుగా నమోదైంది. గురువారం 50వేల క్యూసెక్కులు నమోదు కాగా ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 175 అడుగులు. (45.77) టీఎంసీలు కాగా, 173.78అడుగులు. (43.88 టీఎంసీలుగా) నమోదు కాగా తెలంగాణ జల విద్యుత్ కేంద్రం నుంచి 16 వేల క్యూసెక్కుల నీటిని వినియోగిస్తూ నాలుగు యూనిట్ల ద్వారా 104 మెగావాట్లను విద్యుత్‌ను ఉత్పత్తి చేస్తుండగా ప్రాజెక్టు మొత్తం ఇన్‌ఫ్లో, ఔట్‌ఫ్లో 57,482 క్యూసెక్కులుగా నమోదైంది.

కేతేపల్లి: నల్లగొండ, సూర్యాపేట జిల్లాల సరిహద్దుల్లో గల మూసీ ప్రాజెక్టుకు ఐదు రోజులుగా వరద కొనసాగుతోంది. హైదరాబాద్ నగరంతో పాటు ఎగువ ప్రాంతాల్లో రోజుల తరబడి విస్తారంగా కురుస్తున్న వర్షాలకు ఆలేరు, బిక్కేరులతో పాటు చిన్నాచితక వాగులు, వంకలు పొంగి పొర్లుతుండడంతో వరద నీరు దిగువన గల మూసీ ప్రాజెక్టుకు చేరుతోంది. దీంతో మూసీ ప్రాజెక్టుకు వరద నీటిరాకడ భారీగానే ఉంటుంది. ఐదు రోజుల నుంచి ప్రాజెక్టుకు పెరిగిన వరద తాకిడి గురువారం సైతం కొనసాగింది. మంగళ, బుధవారాల్లో ప్రాజెక్టు ఏడు క్రస్టుగేట్లను నాలుగు అడుగుల మేర ఎత్తి ఎగువ నుంచి వస్తున్న వరదకు మించి దిగువకు నీటిని విడుదల చేసిన అధికారులు గురువారం రెండు గేట్లు తగ్గించి ఐదు గేట్లను ఎత్తి 12,111క్యూసెక్కుల వరద నీటిని విడుదుల చేస్తున్నారు. మరోవైపు 641అడుగులకు పడిపోయిన ప్రాజెక్టు నీటిమట్టాన్ని గరిష్ట స్థాయికి చేర్చే చర్యలు చేపట్టారు. ఎగువ ప్రాంతాల నుంచి వచ్చే ఇన్‌ఫ్లో 8,773క్యూసెక్కులుగా నమోదైంది. మూసీ ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 645అడుగులుకాగా గురువారం సాయంత్రానికి నీటిమట్టం 641.30అడుగులుగా నమోదైంది. రిజర్వాయర్ నీటినిల్వ సామర్థ్యం 4.46టీఎంసీలకుగాను ప్రస్తుతం 3.52టీఎంసీల నీరు ఉంది. ప్రాజెక్టు ఏడు గేట్లు ఎత్తి భారీగా నీటిని వదులుతున్నారు.

# వినాయక చవితి సందర్భంగా శాంతి కమిటీ సమావేశం



తెలంగాణ కెరటం నారాయణపేట ప్రతినిధి. మక్తల్ నియోజకవర్గ కేంద్రంలో వేంకటేశ్వర గార్డెన్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన వినాయక చవితి ఉత్సవాల సన్నాహక సమావేశానికి హాజరైన మక్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి స్థానిక ముఖ్య నాయకులు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ, గణేష్ ఉత్సవాలను అందరూ కలిసికట్టుగా నిర్వహించుకోవాలని కోరారు. దీనికి స్థానిక నాయకుల అందరి సపోర్టు ఉంటుందని తెలియజేశారు. ఎవరికీ ఎలాంటి ఆటంకం కలిగించకుండా ఒక క్రమబద్దేనా ఉత్సవాలను సంతోషంగా ముగించుకోవాలని కోరారు. గణేశుల నిమజ్జనం రోజు ఎలాంటి ఆటంకాలు జరగకుండా తగు చర్యలు తీసుకోవాలని పోలీసు సిబ్బంది వారికి తెలియజేశారు. గణేష్ ఉత్సవాల కమిటీ కోరిక మేరకు డీజీల పర్మిషన్ లో ఎలాంటి ఇబ్బందులు కలిగించకుండా చూడాలన్నారు. అదేవిధంగా విద్యుత్ సిబ్బంది వారికి తెలియజేస్తూ ప్రతి కరెంటు స్తంభానికి ప్లగ్ లను ఏర్పాటుచేసి విద్యుత్తు అంటరాయం కలగకుండా, ఏర్పాట్లను ముందుగానే చేయించాలన్నారు. ఈ గణేష్ ఉత్సవాల మొత్తాన్ని సీసీ కెమెరాల ద్వారా పర్యవేక్షించాలని అదేవిధంగా రికార్డు చేసి భద్రపరచాలని పోలీస్ సిబ్బంది వారిని కోరారు. గణేష్ నిమజ్జనాల సమయంలో గణేశులు వెళ్లే మార్గంలో ఎలాంటి ద్విచక్ర వాహనాలు అనుమతించకుండా కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఉత్సవాలు కమిటీ యాజమాన్యం కూడా అందరూ అధికారులకు సపోర్టు చెయ్యాలని తెలియజేశారు.

# చిన్నపిల్లల టెండర్ త్వరగా పూర్తిచేసి చేప పిల్లలు పంపిణీ చేయాలి



నారాయణపేట మసః కార్మిక సంఘాల అధ్యక్షులు. ఎ కాంత్ కుమార్. తెలంగాణ కెరటం నారాయణపేట ప్రతినిధి. చేప పిల్లల టెండర్ల ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలని డైరెక్టర్ అఫ్ ఫిషరీస్ హైదరాబాద్ తెలంగాణ ఫిషరీస్ ఫెడరేషన్ చైర్మన్ మెట్టు సాయి కుమార్ కి వినతి పత్రాన్ని నారాయణపేట జిల్లా మాత్స్య సహకార సంఘం అధ్యక్షులు ఎ కాంత్ కుమార్ అందించారు. హైదరాబాద్ మాత్స్య భవన్ లొ డైరెక్టర్ అఫ్ ఫిషరీస్ ప్రియాంక ను తెలంగాణ ఫిషరీస్ ఫెడరేషన్ చైర్మన్ మెట్టు సాయి కుమార్ ని కలిసిన నారాయణపేట జిల్లా మాత్స్య సహకార సంఘం అధ్యక్షులు ఎ కాంత్ కుమార్ కలిశారు. ఈ సంవత్సరం జిల్లా లొ గల రిజర్వాయర్ లు చెరువులు, కుంటలు భారీ వర్షాల కారణంగా నిండుకున్నాయని ప్రభుత్వం ప్రతిష్టత్మాకంగా చేపట్టిన ఉచిత చేప పిల్లల కార్యక్రమం చేప పిల్లల టెండర్ల ప్రక్రియ త్వరగా పూర్తిచేయాలనీ వినతి పత్రం సమర్పించారు. వెంటనే నారాయణపేట జిల్లా వ్యాప్తంగా చేపలను పంపిణీ చేసి మత్స్య కారులను ఆదుకోవాలని అటువైపు త్వరగా చర్యలు చేపట్టాలని అన్నారు.

# ఉపాధ్యాయుల సేవలు వెలకట్టలేనివి




తెలంగాణ కెరటం నారాయణపేట ప్రతినిధి. సమాజంలో ఉపాధ్యాయుల సేవలు వెలకట్టలేనివని లయన్స్ క్లబ్ మక్తల్ బీమా అధ్యక్షుడు డివిచారి అన్నారు. మక్తల్ పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో సర్వేపల్లి రాధాకృష్ణన్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సమాజంలో అన్ని రంగాల్లో నిష్ణాతులైన వారిని తయారు చేసే ఏకైక వృత్తి ఉపాధ్యాయ వృత్తి మాత్రమేనని తెలిపారు. గురువులు దైవంతో సమానమని.. అలాంటి గురువులను గౌరవించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందన్నారు. ఉపాధ్యాయుడిగా జీవితం ప్రారంభించిన సర్వేపల్లి రాధాకృష్ణన్ .. దేశంలోనే అత్యున్నతమైన రాష్ట్రపతి పదవిని అలంకరించారని.. ఆయనకు గుర్తుగా ఆయన జయంతి రోజునే ఉపాధ్యాయుల దినోత్సవం గా జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందని తెలిపారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సెక్రటరీ శ్రవణ్ కుమార్, ట్రెజరరీ అంజన్ ప్రసాద్ , సీనియర్ సభ్యులు బి కొండయ్య, రాజుల ఆశిరెడ్డి, చంద్రకాంత్ గౌడ్ , రమేశ్ రావు, అనుగొండ శ్రీనివాసులు, జైపాల్ రెడ్డి, కర్ని స్వామి, సత్య ఆంజనేయులు, సాయి జ్యోతి వెంకటయ్య, పాపిరెడ్డి, మామిళ్ల పృథ్వీరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్




తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 5: ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కామారెడ్డి జిల్లా ఆధ్వర్యంలో నేడు ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగాకలెక్టరేట్ లో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్, విశిష్ట అతిథిగా అడిషనల్ కలెక్టర్ డి శ్రీనివాస్ రెడ్డి విచ్చేశారు .ఈ సందర్భంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ ఎం రాజన్న సభకు అధ్యక్షత వహించారు. ప్రభుత్వ మెడికల్ కాలేజ్ ప్రభుత్వ డైరీ టెక్నాలజీ కాలేజ్ మరియు కామారెడ్డి, ఎల్లారెడ్డి, బాన్సువాడ మరియు బిచ్కుంద డిగ్రీ కళాశాలల మొత్తం 21 మంది ప్రొఫెసర్లకు కలెక్టర్ చేతుల మీదుగా ఘనంగా సన్మానించనైనది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సన్మాన గ్రహీతలందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ, విద్యార్థులను మంచి ప్రయోజకులుగా తయారు చేయాలని, స్వర్గీయ సర్వేపల్లి రాధాకృష్ణన్ మాజీ రాష్ట్రపతిని ఆదర్శంగా తీసుకోవాలని తెలియజేశారు.అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ, ప్రొఫెసర్లు అందరూ అంకితభావంతో పనిచేయాలని, మంచి విద్యార్థులుగా తీర్చిదిద్దాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ ఎం రాజన్న సభకు అధ్యక్షత వహించగా, వైస్ చైర్మన్ నాగరాజు గౌడ్ , స్టేట్ ఎమ్ సి మెంబర్ సంజీవరెడ్డి, జిల్లా కార్యదర్శి రఘుకుమార్, జిల్లా కరస్పాండెంట్ డాక్టర్ పివి నరసింహం, జిల్లా హెల్త్ కోఆర్డినేటర్ డాక్టర్ విక్రమ్, డివిజన్ ప్రతినిధి రమేష్ రెడ్డి, రెడ్ క్రాస్ సభ్యులు, వివిధ ప్రభుత్వ డిగ్రీ కళాశాలల ప్రొఫెసర్లు, అసోసియేట్ ప్రొఫెసర్లు, మరియు అసిస్టెంట్ ప్రొఫెసర్లు మరియు అతిథులు హాజరయ్యారు.

# ఈవీఎంల వద్ద గట్టి పోలీసులను ఉంచాలి



తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 5: ఈవీఎంల వద్ద గట్టి పోలీసునిగా ఉంచాలని జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ పోలీస్ మరియు రెవెన్యూ శాఖల అధికారులను ఆదేశించారు. జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం సమీపంలో గల ఈవిఎమ్ గోడౌన్స్ ను గురువారం జిల్లా కలెక్టర్ సందర్శించి గోడౌన్ లో సీసీ కెమెరా పర్యవేక్షణలో భద్రపరిచిన ఈవీఎంలను పరిశీలించి రిజిస్టర్ లో సంతకం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఈవీఎ గోడౌను సందర్శించి ఈవీఎంల భద్రతను పరిశీలించడం జరిగిందని తెలిపారు.కలెక్టర్ వెంట జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ శ్రీనివాస్ రెడ్డి, ఎలక్షన్ సూపరింటెండెంట్ తదితరులు ఉన్నారు.

# పిల్లలు లోపపోషణకు గురి కాకుండా ప్రత్యేక శ్రద్ధ చూపాలి




తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, సెప్టెంబర్ 05 : పిల్లలు లోపపోషణకు గురి కాకుండా ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఐసీడీఎస్ సీడిపివో మణెమ్మ, సూపర్ వైజర్ ప్రేమలతలు అన్నారు. గురువారం కోరుట్ల పట్టణంలోని గోవిందగిరి నగర్ అంగన్వాడీ కేంద్రం పరిధిలో పోషణ మాసం సందర్భాన్ని పురస్కరించుకుని ఐసీడీఎస్ సీడిపివో సూపర్ వైజర్ లు బరువు తక్కువ పిల్లల తల్లులకు (%సాూవీ, హీూవీ%) గురించి గృహ సందర్శన ద్వారా కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లలు లోపపోషణకు గురి కాకుండా వారి ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని. ప్రతి నెల బరువు అంగనివాడి కేంద్రంలో తెలుసుకొని సూచనలు, సలహాలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు లక్ష్మి, సుజాత పాల్గొన్నారు.

# ఏపీకి పెమ్మసాని ఫౌండేషన్ రూ.కోటి విరాళం

వరద ప్రభావిత ప్రాంతాల్లో తీవ్రంగా ఇబ్బందులు పడుతున్న బాధితుల సాయం చేయడానికి పెమ్మసాని ఫౌండేషన్ ముందుకు వచ్చింది. పెమ్మసాని ఫౌండేషన్ తరపున సీఎం చంద్రబాబుకు రూ.కోటి చెక్కును కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, పెమ్మసాని రవిశంకర్ అందజేశారు. విజయవాడ కలెక్టరేట్‌లో రివ్యూ అనంతరం కేంద్రమంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ సమక్షంలో సీఎంకు చెక్కు ఇచ్చారు.

# బట్ట ఫ్లెక్సీలను వాడదాం పర్యావరణాన్ని కాపాడదం



తెలంగాణ కెరటం సిద్దిపేట జిల్లా క్రైమ్ ప్రతినిధి .పట్టణంలోని ఫ్లెక్సీ ప్రింటింగ్ యజమానులతో సమావేశం సిద్దిపేట పట్టణ ప్రజలు పలు ప్రచారాలు,శుభాకాంక్షలు తెలిపే వంటి వాటికి ఇకపై నుండి ఫ్లెక్సీ ప్రింటింగ్ చేయుటకు తప్పనిసరిగా బట్ట ఫ్లెక్సీలను మాత్రమే వాడాలని కమిషనర్ అశ్రిత్ కుమార్ తెలిపారు. ప్లాస్టిక్ ఫ్లెక్సీ ల కారణంగా పర్యావరణానికి హాని కలిగిస్తుందని కావునా బట్ట ఫ్లెక్సీలను మాత్రమే వాడాలని సిద్దిపేట పట్టణంలో ఉన్న అన్ని ఫ్లెక్సీ ప్రింటింగ్ యజమానులకు తెలిపారు. ప్లాస్టిక్ ఫ్లెక్సీలను ముద్రించినట్లయితే చర్యలు తీసుకోవాల్సి ఉంటుందన్నారు. వెంటనే ప్రింటింగ్ యజమానులకు నోటీసులు సైతం జారీ చేయాలని పట్టణ ప్రణాళిక అధికారి దేవరాజుని ఆదేశించారు. మరియు ప్రింటింగ్ యాజమాన్యం సైతం ఇతరులను ఎలాంటి రెచ్చగొట్టే ప్రకటనలు ఉన్న వాటిని ముద్రించవద్దన్నారు. సిద్దిపేట పట్టణంలో ఫ్లెక్సీ ప్రింటింగ్ యాజమాన్యం ఫ్లెక్సీలను ఏర్పాటు చేసే ప్రాంతాలు,ఎప్పుడు , ఎన్ని ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తారో వాటి వివరాలు తప్పనిసరిగా మున్సిపల్ టౌన్ ప్లానింగ్ సిబ్బంది దృష్టికి తీసుకురావాలన్నారు. మరియు పట్టణంలోని అన్ని ఫ్లెక్సీ ప్రింటింగ్ యజమానులు తప్పనిసరిగా ట్రేడ్ లైసెన్స్ తీసుకోవాలన్నారు. ఫ్లెక్సీ ప్రింటింగ్ యాజమాన్యం సైతం బట్ట ఫ్లెక్సీలను వాడటానికి మున్సిపల్ వారికి సహకరిస్తామని తెలిపారు.

# మట్టి గణపతిని పూజించి పర్యావరణ పరిరక్షణకు సహకరించాలి



తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 5: గురువారం కలెక్టర్ కార్యాలయంలో తెలంగాణ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఆధ్వర్యంలో కలెక్టరేట్లోని వివిధ శాఖల అధికారులకు సిబ్బందికి పర్యావరణహితమైన మట్టి గణపతులను జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గణేష్ నవరాత్రులలో వినాయకుని ప్రతిమలను పూజించడం, అనంతరం నీటి వనరులలో నిమజ్జనం చేయడం మన సాంస్కృతిలో భాగమని అన్నారు. ఆనందంగా జరుపుకునే ఈ పండుగ వలన పర్యావరణానికి అపాయం కలుగకూడదని రాష్ట్ర ప్రభుత్వం కాలుష్య నియంత్రణ మండలి వారి ద్వారా మట్టి వినాయకులను సిద్ధం చేసి ఉచితంగా ప్రజలకు పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. కలెక్టర్ కార్యాలయంలోని అధికారులు సిబ్బందితో పాటు, మున్సిపాలిటీలు, మండల పరిషత్ కార్యాలయాల్లో కూడా మట్టి గణపతులను ప్రజలకు ఉచితంగా పంపిణీ చేసేందుకు అందుబాటులో ఉంచడం జరుగుతుందని ప్రజలు మట్టి గణపతులను పూజించి పర్యావరణ పరిరక్షణకు సహకరించాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జిల్లా ప్రజలకు సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) శ్రీనివాస్ రెడ్డి, సిపిఓ రాజారామ్, జెడ్పి సీఈఓ చందర్ నాయక్, డిపిఓ శ్రీనివాస్, డిడబ్ల్యుఓ బావయ్య వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులు జాతి నిర్మాతలని జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్




తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 5: గురువారం కలెక్టర్ కార్యాలయంలోని జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో భారత మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా ఉపాధ్యాయ దినోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించి జిల్లాలోని ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ జిల్లా సాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన జిల్లాలోని 28 మంది ఉపాధ్యాయులను శాలువా, ప్రశంస పత్రంతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు జాతి నిర్మాతలని, సమాజంలో మీ పాత్ర చాలా గొప్పదని, మిమ్ముల్ని మార్గదర్శకులుగా తీసుకొని మీ అడుగుజాడల్లో నడుస్తూ విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉత్తమ పౌరులుగా ఎదుగుతారని అన్నారు. ఇప్పుడు మీ వద్ద చదివేవాళ్ళు 10, 20 సంవత్సరాలలో ఉన్నత స్థానంలో ఉంటారని, ఉపాధ్యాయుల సహకారం వలననే మనమందరం ఈ స్థాయికి చేరుకున్నామని మనల్ని మన ఉపాధ్యాయులు ప్రోత్సహించిన మాదిరిగానే మీరు కూడా విద్యార్థులకు గుణాత్మక బోధన చేస్తూ విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలని అన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా జిల్లాలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన పాఠశాలలలో 100% పనులు పూర్తి చేయడం జరిగిందని అందుకు కృషి చేసిన ఉపాధ్యాయులను అభినందించారు. అలాగే ప్రతి ఉపాధ్యాయుడు కష్టపడి పనిచేసి విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభ ను వెలికి తీయాలని, రానున్న పదవతరగతి పరీక్షలలో జిల్లాను టాప్ 5 లో ఉంచేలా కృషి చేయాలని అన్నారు. విద్యతో పాటు క్రీడలలో విద్యార్థులను ప్రోత్సాహించాలని, మధ్యాహ్న భోజనం నాణ్యతను పరిశీలిస్తూ నాణ్యతగా ఉండేలా చూడాలన్నారు. గురుకుల విద్యాలయాలలో విద్యార్థులు కుటుంబాలకు దూరంగా ఉంటారని వారికి అన్ని రకాలుగా తోడుగా ఉండాలన్నారు.జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి గురువుల ఔన్నత్యాన్ని గుర్తు చేశారు. సర్వేపల్లి రాధాకృష్ణన్ జాతికి చేసిన సేవలను కొనియాడారు. జిల్లా విద్యాశాఖ అధికారి రాజు ఈ సందర్భంగా జిల్లాలో విద్యారంగంలో జరుగుతున్న ప్రగతిని వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ సమన్వయ కర్తలు ఉమారాణి, వేణుగోపాల్, నాగవేందర్, కృష్ణ చైతన్య, వెంకట రమణ రావు,జిల్లా పరీక్షల విభాగ అసిస్టెంట్ కమీషనర్ బలరాం, పరీక్షల విభాగ కార్యదర్శి నీలం లింగం, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, మండల విద్యాశాఖ అధికారులు, నోడల్ అధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉత్తమ ఉపాధ్యాయుల కుటుంబ సభ్యులు, జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# అన్నారంలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం



తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి సెప్టెంబర్ 5: మెదక్ జిల్లా పాపన్నపేట మండలం అన్నారం గ్రామంలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. గురువారం టీపీసిసి ఎస్సీ సెల్ కన్వీనర్ సల్మాన్ రాజు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో ముందుగా సర్వే పల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం పాఠశాల ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా అయన సల్మాన్ రాజ్ మాట్లాడుతూ సర్వేపల్లి రాధాకృష్ణన్ సేవలు ఎనలేనివని ఆయన కొనియాడారు.

ఉపాధ్యాయులు ముందుకు సాగుతూ పేద విద్యార్థులు ఉన్నత స్థాయిల్లో ఉండేలా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు పోచ ప్రసాద్ రావు, నీలం మధు ముదిరాజ్ టీం మైనారిటీ అధ్యక్షులు ఇస్మాయిల్, యూత్ నాయకులు రవి, పాషా భాయ్ స్కూల్ హెడ్ మాస్టర్, టీచర్లు పాల్గొన్నారు.

# అవిద్యారంగా సమస్యలపై విద్యార్థుల సంతకాల సేకరణ



తెలంగాణ కెరటం సిద్దిపేట జిల్లా క్రైమ్ ప్రతినిధి అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ సిద్దిపేట శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల(అటానమస్) లో విద్యార్థులతో సంతకాల సేకరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో స్టేట్ వర్కింగ్ కమిటీ మెంబెర్ వివేక్ వర్ధన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పాలకులు మారిన ప్రజల బ్రతుకులు మారడం లేదు. నియంత పోకడలు పోవడం లేదు. ముఖ్యంగా గత పాలకులు విద్యారంగాన్ని పూర్తిగా విధ్వంసం చేశారు. ప్రస్తుత ప్రభుత్వం సైతం విద్యారంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేస్తూ మరింత విధ్వంసానికి తెరలేపింది. స్వయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యవేక్షిస్తున్న విద్యారంగానికి బడ్జెట్ కనీస నిధులు కేటాహించకుండా గతం కంటే తక్కువ (6.5%) కేటాయించడం అంటే ఈ రాష్ట్ర ప్రభుత్వానికి విద్యారంగంపై ఎంత చిత్తశుద్ధి ఉందో అవగతం అవుతుంది. పెనం మీద నుండి పోయిల పడిన చందంగా మారింది విద్యారంగం. పేద, మధ్య తరగతి విద్యార్థుల ఉన్నత చదువు కోసం సంజీవని లాంటి ఫీజు రీయింబర్స్ మెంట్ పథకాన్ని ఈ ప్రభుత్వం తూట్లుపొడిచే ప్రయత్నం చేయడం సిగ్గుచేటని. గత మూడు సంవత్సరాలుగా దాదాపు రూ.7500 కోట్ల ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు పెండింగ్లో ఉన్నా ఈ ప్రభుత్వం ఏమీపట్టనట్లు వ్యవహరిస్తున్న తీరును ఏబీవీపీ కార్యవర్గ సమావేశాలు తీవ్రంగా పరిగణిస్తున్నాయి. రాష్ట్రంలో స్కాలర్షిప్స్, రీయింబర్స్మెంట్ పై ఆధారపడి దాదాపు 15 లక్షల మందికి పైగా విద్యను అభ్యసిస్తున్నారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం స్కాలర్షిప్ ఇవ్వకుండా. ఫీజు రీయింబర్స్ చేయకుండా పేద విద్యార్థుల జీవితాలను అంధకారంలోకి నెట్టే కుట్ర చేస్తుంది. పేద విద్యార్థులపై ప్రభుత్వ కుట్రలు అవి వెంటనే పెండింగ్లో ఉన్న 7500 కోట్ల ఫీజు రీయింబర్స్ మెంట్, స్కాలర్షిప్లను విడుదల చేయాలనీ ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సమావేశాలలో డిమాండ్ చేయడం జరిగింది. లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం నిర్మిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమం లో నగర కార్యదర్శి పరుశరామ్, పవన్ సాయి,శంకర్, సాయి, నితిన్, దుర్గ, తదితరులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సర్వేపల్లి రాధాకృష్ణను ఆదర్శంగా తీసుకోవాలి.

తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి సెప్టెంబర్ 5: మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణను ప్రతి ఉపాధ్యాయుడు ఆదర్శంగా తీసుకోవాలని రామాయంపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ హిమ జ్యోతి చెప్పారు. గురువారం సర్వేపల్లి రాధాకృష్ణ జయంతిని పురస్కరించుకొని కళాశాలలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఉపాధ్యాయునిగా ఆయన అందించిన సేవలను కొనియాడారు. అనంతరం ఆమె మాట్లాడుతూ... కళాశాలలో పనిచేస్తున్న అధ్యాపకులు విద్యార్థులను ఉన్నతా స్థాయికి తీర్చిదిద్దాలని చెప్పారు. సర్వేపల్లి రాధాకృష్ణ ఎంతో మంది విద్యార్థులకు ఆదర్శంగా నిలిచారని ఈ సందర్భంగా కొనియాడారు. అనంతరం కళాశాలలో సీనియర్ ఆధ్యాపకులను శాలువాలతో సత్కరించి అభినందించారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు సిబ్బంది పాల్గొన్నారు.

# దర్వాజా ఫోక్ సాంగ్స్ ఆల్బమ్ ప్రోమో సిడి ఆవిష్కరణ



తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, సెప్టెంబర్ 05 : కోరుట్ల మండలంలోని నాగులపేట గ్రామంలో దర్వాజా ఫోక్ సాంగ్స్ యూట్యూబ్ ఛానల్ లో ప్రముఖ రచయిత లింగంపల్లి నరేష్ రాసిన పాట (పట్నం పోతున్ననే గంగసారాల బంగారి బొమ్మ) స్టూడియో వెర్షన్ వీడియో ఆల్బమ్ ప్రోమో సాంగును గురువారం ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో పారిశుద్ధ్య కార్మికులు లక్కం పెద్ద గంగాధర్ చేతుల మీదుగా గ్రామ పంచాయతీ ప్రాంగణంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎండి జనీల్ భాయ్, మాజీ సర్పంచ్ కేతిరెడ్డి భాస్కర్ రెడ్డి, నాగులమ్మ దేవాలయ కమిటీ చైర్మన్ సంఘ భీమ లింగం, కరిపే తిరుమల్, సింగిరెడ్డి నవీన్ రెడ్డి, మంతెన రాజేష్. చిట్టి రెడ్డి నారాయణరెడ్డి, బోధకం సుధాకర్, జక్కుల మల్లేష్ యాదవ్, గడ్డం రాజేశ్వర్ రెడ్డి, బండ వంశీ, నక్క అభి, నూతిపెల్లి రాజశేఖర్, చెవుల మద్ది లక్ష్మణ్, అవుట్ల రాము, ఆరెల్లి ఉదయ్ కుమార్, పవన్, రసమల్ల రాజం, మంతెన అశోక్, ఇల్లెందుల శ్రీనివాస్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# పద్మశాలి మహిళలకు చిన్నారులకు ఉచితంగా కోలాటంలో శిక్షణ.


తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (సెప్టెంబర్ 5): నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట పట్టణంలోని పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో పద్మశాలి మహిళలకు, చిన్నారులకు ఉచితంగా కోలాటం, దాండియాలో శిక్షణనిచ్చిన కోలాటం మాస్టారు కర్నాటి నవీన్ ను గురువారం పద్మశాలి సంఘం నాయకులు ఘనంగా సన్మానించారు. 44 వ నూలు పూర్ణిమ ఊరేగింపు కార్యక్రమం విజయవంతం కావడంలో కోలాటం మాస్టర్ ఎంతో కృషి చేశారన్నారు. సంఘం ఆధ్వర్యంలో కోలాటం మాస్టర్ ను ప్రత్యేకంగా శాలువా కప్పి మెమెంటోతో సన్మానించారు. ఈ సందర్భంగా కోలాటం మాస్టర్ నవీన్ మాట్లాడుతూ భక్త మార్కండేయ శివాలయంలో జరిగే ప్రతి ఉత్సవ కార్యక్రమాలల్లో మంచి ప్రదర్శన ఇస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్షుడు పులిజాల శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి కోట కిషోర్, వనం పర్వతాలు, కర్నాటి నిర్మల, మ్యాకల సత్యనారాయణ, చిలువేరు శ్రావణి, దాసుపత్రి శకుంతల, రంగ రాజు, శ్రీనివాసులు, సాక వెంకట్ లు పాల్గొన్నారు.


# పర్యావరణ పరిరక్షణకు మట్టి వినాయకులనే ప్రతిష్ఠించాలి



(తెలంగాణ కెరటం) ఘట్ కేసర్ ప్రతినిధి / సెప్టెంబర్ 5 ఆదిలీల ఫౌండేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి శ్రీవాణి చందేల్ ఆధ్వర్యంలో గురువారం ఘట్ కేసర్ మున్సిపల్ పరిధి ఎన్ ఎఫ్ సి నగర్ లో 100 మందికి ఉచితంగా మట్టి వినాయకులను మున్సిపల్ చైర్మన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఘట్కేసర్ మున్సిపల్ చైర్మన్ ముల్లి పావని జంగయ్య యాదవ్, తో పాటు స్థానిక కౌన్సిలర్ కొమ్మగోని రమాదేవి మైపాల్ గౌడ్, కౌన్సిలర్ సల్లూరి నాగ జ్యోతిలు, పాల్గొని మట్టి గణేషుల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ ముల్లి పావని జంగయ్య యాదవ్, మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మట్టి వినాయకులు వాడి పర్యావరణ పరిరక్షణకు దోహదపడాలని ప్రజతో పాటు పర్యావరణాన్ని రక్షించుకునే భాధ్యత అందరిపై ఉందన్నారు. మట్టి వినాయకులను మాత్రమే పూజించాలన్న నినాదాన్ని ప్రజల్లోకి తీసుకు పోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యాదవ్, ఎన్ఎఫ్ సి నగర్ వార్డు నెంబర్ 2 అధ్యక్షులు యాదగిరిరావు, ఎన్ ఎఫ్ సి నగర్ మహిళా నాయకురాలు మమతా శర్మ , ఆదిలీల ఫౌండేషన్ రాష్ట్ర కార్యదర్శి నల్ల నాగేంద్రరావు, భబితారాణి, గజానంద్, బాలెడ్డి, నల్ల శివ తదితరులు పాల్గొన్నారు.

# జువ్వాడి నర్సింగరావు ఆదేశాలతో మరమ్మత్తులు చేపట్టిన అధికారులు




తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, సెప్టెంబర్ 05 : ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ధ్వంసమైన కల్లూరు లో లెవెల్ వంతెనను బుధవారం కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు సందర్శించి, తక్షణమే మరమ్మతులు చేపట్టాలని అధికారులను కోరారు. తక్షణమే స్పందించిన అధికారులు గురువారం కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ నర్సింగరావు ఆదేశాల మేరకు ఆర్ అండ్ బి అధికారులు దస్తుతో మరమ్మతులు చేపట్టారు. త్వరలోనే సిసి రోడ్డు పనులు ప్రారంభిస్తామని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పుల్లూరు వెంకటేష్ గౌడ్, మాజీ సర్పంచ్లు రమేష్, సలీం, మండల కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి రసూల్, కాంగ్రెస్ నాయకులు ధనని లక్ష్మణ్, సంకే రమేష్, దొమ్మటి భూమయ్య, కొమరయ్య, సంకే రాజు, నర్సయ్య, గంగాధర్, చెక్కల్ల శ్రీను, నారాయణ, కల్లూరు, సర్పరాజుపల్లి గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# నేడు మెదక్ ఎంపీ రఘునందన్ రావు మెదక్ రాక.


తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి సెప్టెంబర్ 5: శుక్రవారం ఉదయం 11 గంటలకు సమీకృత జిల్లా కలెక్టర్ కార్యాలయంలో పార్లమెంట్ సభ్యుడు దిశ కమిటీ చైర్మన్ మాధవనేని రఘునందన్ రావు, దిశా కమిటీ మెంబర్ కన్వీనర్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధ్యక్షతన (దిశ)జిల్లాస్థాయి అభివృద్ధి సమన్వయ మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహిస్తున్నట్లు జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శ్రీనివాసరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

# మెదక్ జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం చేసిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్.



తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి సెప్టెంబర్ 5: డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జన్మదిన సందర్భంగా ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం జిల్లా కలెక్టర్ ఉపాధ్యాయులతో జరుపుకున్నారు. జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులకు జిల్లా కలెక్టర్ శాలువాలు కప్పి, ఘనంగా సన్మానించారు. సమాజ నిర్మాణానికి గురువులే ఆదర్శమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని ఆయా పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రానికి డాక్టర్ మోహన్ నాయక్ ఎల్ఈడి టీవీ బహుకరించారు.



తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి సెప్టెంబర్ 5: మెదక్ జిల్లా నిజాంపేట మండలం జడ్చెరువు తండా గ్రామంలోని అంగన్వాడి పాఠశాలకు డాక్టర్ మోహన్ నాయక్ ఎల్ఈడి టీవీని బహుకరించారు. తమ తండాలో చిన్నారులకు డిజిటల్ తరగతులు బోధించడం కోసం ఎల్ఈడి టీవీ అందించినట్లు డాక్టర్ మోహన్ నాయక్ తెలిపారు. నిరుపేద విద్యార్థులకు సహాయ సహకారాలు అందించేందుకు కృషి చేస్తానని ఆయన తెలిపారు.

# కొమురవెల్లి మల్లన్నను దర్శించుకున్న మహిళా అఘోరా



తెలంగాణ కెరటం చేర్యాల ప్రతినిధి సెప్టెంబర్ 05: కొ వ ు ు ం ె వె ల్లి మల్లికార్జునస్వామి వారి దేవస్థానానికి మహిళా అఘోరా విచ్చేసి మల్లికార్జునస్వామిని దర్శనం చేసుకొని పూజలు చేశారు. గురువారం కొమురవెల్లి మల్లన్న దేవస్థానం వద్ద ఆలయానికి విచ్చేసిన మహిళా అఘోరాను చూసి భక్తులు షాక్కు గురయ్యారు. కొమురవెల్లి మహిళా అఘోరా మల్లికార్జున స్వామి వారి ఆలయ పరిసర ప్రాంతాల్లో పర్యటించడంతో భక్తుల సందడి నెలకొంది. ఆలయానికి విచ్చేసిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.

# హెచ్ఐవి రహిత సమాజానికి కృషి



తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 5: భిక్కనూర్. హెచ్ఐవి రహిత సమాజానికి ప్రతీ ఒక్కరు కృషి చేయాలని జాతీయ ఎయిడ్స్ నివారణ సంస్థ ప్రతినిధి. పి.కే.పత్ర, రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ సహాయ సంచాలకులు ప్రసాద్ కోరారు. గురువారం బిక్కనూరులో వై.ఆర్.జి కేర్ లింకు వర్కర్ స్కీం ఆధ్వర్యంలో హెచ్ ఐ వి పై అవగాహన శిబిరాన్ని స్థానిక పంచాయతీ కార్యదర్శి రమేష్ గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి విచ్చేసిన న్యాకో బృందం సభ్యులు మాట్లాడుతూ... హెచ్ ఐ వి పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని అన్నారు. నివారణ జాగ్రత్తలతోనే హెచ్ఐవి రహిత సమాజం ఏర్పడుతుందన్నారు. గ్రామంలో ఏర్పాటు చేసిన హెచ్ఐవి అవగాహన కార్యక్రమం పై వారు సంతృప్తి వ్యక్తం చేశారు. పలువురికి రక్త పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ మేనేజర్ చల్ల సుధాకర్, లింకు వర్కర్ స్కీం డి ఆర్ పి గర్దాస్ సుధాకర్, సూపర్వైజర్ జ్యోతి, లింకు వర్కర్లు శివరాం, బాల్ కిషన్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార ప్రధానోత్సవ కార్యక్రమం లో పాల్గొన్న డాక్టర్ పట్లోళ్ల సంజీవ రెడ్డి శాసనసభ్యులు



తెలంగాణ కెరటం :నారాయణఖేడ్ నియోజకవర్గం ప్రతినిధి న్యూస్ 05 సెప్టెంబర్ సంగారెడ్డి జిల్ల కలెక్టర్ కార్యాలయం లో నిర్వహించినటువంటి ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార ప్రధానోత్సవ పాల్గొన్న డాక్టర్ పట్లోళ్ల సంజీవ రెడ్డి శాసనసభ్యులు అనంతరం ఏమ్మెల్యే మాట్లాడుతూ ఈ సమాజం లో గొప్ప వృత్తి అంటేనే ఉపాధ్యాయ వృత్తి మరియు దేశం లో ఎంత పెద్ద పదవిలో ఉన్న వరయినా సరే ఊపధ్యాయుల సహకారం ఉంటేనే వారు అంత స్థాయికి ఎదగాగలుగుతారు మరియూ మా ప్రభుత్వ మరియ. మన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారు అన్ని ఏమ్మెల్యే అన్నారు అనంతరం ఉత్తమ ఉపాధ్యాయులకు ఉత్తమ అవార్డులను బహుకరించారు మరియు ఈ కార్యక్రమం లో ఏమ్మెల్యే గారితో పాటు జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి, అడిషనల్ కలెక్టర్ చంద్ర శేకర్, డి ఏవో వెంకటేశ్వర్లు, మరియు, మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు,సంగారెడ్డి శాసనసభ్యులు చింత ప్రభాకర్, ఛైర్మెన్ నిర్మల జగ్గా రెడ్డి,మరియు ప్రభుత్వ ఉన్నత అధికారులు, మరియు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

# నాగర్ కర్నూల్ జిల్లా పదర మండలం మద్దిమడుగు గ్రామంలో నూతనంగా కొలువుతీరిన మద్దిమడుగు ఆలయ పాలకవర్గం.



తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (సెప్టెంబర్ 5): నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గం పదర మండలం లో గల శ్రీ పబ్బతి ఆంజనేయ స్వామి దేవాలయం నూతన పాలకవర్గం గురువారం ప్రమాణ స్వీకారం చేశారు. మహోత్సవానికి డిసిసి అధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆంజనేయ స్వామి దేవస్థానం కమిటీ నూతన చైర్మన్ గా బాధ్యతలు రాములు నాయక్ ప్రమాణ స్వీకారం చేశారు. మరియు దేవస్థాన పాలకమండలి సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులు ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు భక్తులు అభిమానులు పాల్గొన్నారు.

# సమాజ నిర్మాణానికి గురువులు మూలం.



తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి సెప్టెంబర్ 5: మెదక్ కలెక్టర్ కార్యాలయంలోని సమావేశం మందిరంలో బుధవారం డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జన్మదిన సందర్భంగా ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కూరా రాఘోత్తం రెడ్డి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ డాక్టర్.సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకొని మనం ప్రతి ఇయర్ కూడా సెలబ్రేట్ చేయడం జరుగుతోంది. ఆయన జీవితం కూడా మనందరం కూడా ఒక ఆదర్శప్రాయాన్ని జీవితంతో ఒక వైస్ ప్రెసిడెంట్ స్థాయి వరకు కూడా ఆయన వెళ్లడం మన అందరికి కూడా ఇన్స్పిరేషన్ అన్నారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా మనందరిని ప్రేరణపరచిన, మనకు జీవన పాఠాలు నేర్పిన గురువులను స్మరించుకోవాలన్నారు. గురువు తన విద్యార్థుల జీవితాలలో కాంతి చూపించే దీపం. వారి మార్గనిర్దేశం మన భవిష్యత్తును సాకారం చేసే శక్తిని ఇస్తుంది. ఉపాధ్యాయులు కేవలం పాఠాలు నేర్పించే వారు కాక, మంచి విలువలను,ఆలోచనలను, జీవితంలో విజయవంతం కావడానికి కావలసిన మార్గాలను కూడా నేర్పిస్తారన్నారు. టీచర్ ఎమ్మెల్సీ మాట్లాడుతూ గురువు అంటే "మార్గదర్శి, నిపుణుడు, ఉపాధ్యాయుడు అని భారతీయ సంప్రదాయంలో గురువు అందరికంటే కంటే ఎక్కువ. సాంప్రదాయకంగా, గురువు శిష్యుడికి లేదా విద్యార్థికి గౌరవప్రదమైన వ్యక్తి. గురువు శిష్యునికి జీవిత విలువలను నేర్పించే బోధకుడు,సాహిత్య జ్ఞానంతో పాటు,తన అనుభవ జ్ఞానాన్ని పంచేవాడు,విద్యార్థి జీవితంలో ఒక ఆదర్శ వ్యక్తి, స్ఫూర్తిదాయకమైన వ్యక్తి అని కొనియాడారు. అనంతరం జిల్లా వ్యాప్తంగా 50 మంది ఉత్తమ ఉపాధ్యాయులకు మెమెంటో, శాలువా తో సన్మానం చేశారు. ఈ కార్యక్రమం లో జెడ్పి సీఈఓ ఎల్లయ్య, జిల్లా విద్య అధికారి రాధా కిషన్,మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్,మండలవిద్యాధిరులు,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# బి ఆర్ ఎస్ ఎమ్మెల్యేల ఫోన్స్ టాపిక్ చేస్తున్నారు ఆధారాలతో బయటపెట్టిన హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి



కేంద్ర మంత్రిగా ఉన్న బండి సంజయ్ ఫోన్ ట్యాపింగ్ పై సిబిఐ ఎంక్వయిరీ చేయించాలి బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు తోపాటు ఎమ్మెల్సీలు ఎంపీల ఫోన్లు ట్యాప్ చేయడంతో పాటు జిల్లా పోలీస్ అధికారుల ఫోన్లు కూడా ప్రభుత్వం ట్యాప్ చేస్తుందని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఆరోపించారు. గురువారం జమ్మికుంట లోని మున్సిపల్ చైర్మన్ నివాసంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం ఫోన్ ట్యాపింగ్ చేయకపోతే మాకు సంబంధించిన పర్సనల్ ఇన్ఫర్మేషన్ కూడా ప్రభుత్వానికి ఎలా చేరుతుందో చెప్పాలన్నారు. మేము ఎక్కడికి వెళ్లినా, ఏం మాట్లాడినా ఎలా తెలుస్తుందని ఆయన ప్రశ్నించారు. నిన్న మానకొండూర్ శాసనసభ్యుడు హైదరాబాదులోని మంత్రి పొన్నం ప్రభాకర్ నివాసంలో ఒక ఛానల్ కు ఇంటర్వ్యూ ఇచ్చారని, ఆ ఇంటర్వ్యూలో కరీంనగర్ సిపి నుంచి మానకొండూరు సిఐ కి వీడియో కాన్ఫరెన్స్ రావడంలేదని ఎలా చెప్పారని ఆయన ప్రశ్నించారు. సిపి టెలి కాన్ఫరెన్స్ గోప్యంగా ఉంటుందని అయినప్పటికీ మానకొండూరు శాసనసభ్యుడికి ఆ విషయం తెలిసిందంటే కరీంనగర్ సి.పి ఫోన్ కూడా ట్యాప్ చేశారని అర్థమవుతుందన్నారు. కరీంనగర్ లో ఉన్న అధికారుల అందరి ఫోన్లు చేస్తున్నట్టు ఇంటర్వ్యూలో శాసనసభ్యుడు చెప్పకనే చెప్పారన్నారు. కరీంనగర్ సిపి ఫోనే ట్యాప్ చేసినవారు మా ఫోన్ ట్యాప్ చేయడం లేదంటే ఎలా నమ్మమంటారని ఆయన ప్రశ్నించారు. మా ఫోన్లు ట్యాపింగ్ చేస్తున్నారనే అనుమానం ఉండేదని నిన్నటితో ఆ అనుమానం కూడా నిజమైందన్నారు. కరీంనగర్ ఎంపీగా ఉన్న బండి సంజయ్ కూడా కరీంనగర్ జిల్లా సి పి ఫోన్ ట్యాపింగ్ పై సిబిఐ ఎంక్వయిరీ కి ఆదేశించాలని అన్నారు. బండి సంజయ్ కేంద్ర హోం మంత్రిగా దీనిపై పూర్తి విచారణ జరిపించడానికి తప్పక ముందుండాలని ఆయన కోరారు. ఈ విలేకరుల సమావేశంలో జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వరరావు, కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

# మా సమస్య తీర్చకుంటే రాష్ట్రంవ్యాప్తంగా ఆందోళనలు కార్యక్రమాలు చేపడతాం



గురువారం రోజున కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గ లోని జమ్మికుంట పట్టణంలోని ఏంపీఆర్ గార్డెన్ లో దళిత బంధు సాధన సమితి ఆధ్వర్యంలో దళిత బంధు రెండో విడత రాని బాధితుల కోసం సమావేశం నిర్వహించడం జరిగింది. గత బిఆర్ ఎస్ ప్రభుత్వం దళితులకు 10 లక్షల రూపాయలు సుమారు పద్దెనిమిది వేలా కుటుంబాలకు పైలెట్ ప్రాజెక్టుగా గుర్తించి పది లక్షల రూపాయలు గ్రౌండింగ్ చేసి పదిహేను వేల కుటుంబాలకు మొదటి విడతగా ఇచ్చింది. అందులో కొంతమంది వాహనాలు తీసుకున్నారు .మిగిలిన వాళ్ళు షాపులవారిగా ఐదు లక్షల రూపాయలు విడుదల చేసింది. అసెంబ్లీ ఎలక్షన్ సమయంలో కోడ్ ఆపిన ఈ నిధులను కొత్తగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటివరకు ఎలాంటి ప్రకటన చేయకపోవడం. పది నెలలుగా సాధన సమితి ఆధ్వర్యంలో అనేక కార్యక్రమాలు చేస్తున్న మమ్మల్ని అక్రమంగా అరెస్టులు చేసి నిర్బంధిస్తూ అనేక ఇబ్బందులకు గురిచేయడం చాల బధాకరమని అన్నారు. ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం హుజురాబాద్ నియోజకవర్గం లో బాధితులు సుమారుగా 5,000 కుటుంబాలకు రెండవ విడత నిధులు రావాల్సి ఉంది కావున వెంటనే కాంగ్రెస్ ప్రభుత్వం దళితుల పట్ల పక్షపాతం చూపకుండా గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ దళిత బంధు పైలెట్ ప్రాజెక్టుని పూర్తిస్థాయిలో మంజూరు చేయాలని లేనిపక్షంలో హుజరాబాద్ నియోజకవర్గం నుండి మొదలుకొని రాష్ట్రంవ్యాప్తంగా ఆందోళనగా కార్యక్రమాలు చేయడానికి సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు.

# టీచర్స్ డే సందర్భంగా ఉపాధ్యాయులను సన్మానించిన ఎన్ ఎస్ యు ఐ నేతలు.



తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (సెప్టెంబర్ 5): ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా గురువారం నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండలం మన్ననూరు గ్రామంలో గల సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల లో ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ మరియు వారి సతీమణి సి.బి.ఎం ట్రస్ట్ చైర్పర్సన్ డాక్టర్ అనురాధ గారి ఆదేశాల ఆదేశాల మేరకు ఎన్ ఎస్ యు ఐ నాగర్ కర్నూలు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లవెల్లి యశ్వంత్, ఆధ్వర్యంలో మున్ననూర్ లో అన్ని విద్యాలయాల ప్రిన్సిపాల్ రూప దేవి మేడం ని, పివిటిజె ప్రిన్సిపాల్ గోవర్ధన్ని, ఆర్ ఐ టి ఐ ప్రిన్సిపాల్ లక్ష్మణస్వామిని, ఉపాధ్యాయులు దినోత్సవ సందర్భంగా శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెర్మల యశ్వంత్ మరియు ఎన్ ఎస్ యు ఐ విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.

# భారీ వర్షాలకు కూలిపోయిన ఇల్లు బాధితురాలు డాక్టర్ మోహన్ 5వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేత.



తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి సెప్టెంబర్ 5:మెదక్ జిల్లా అక్కన్నపేట గ్రామానికి చెందిన మల్లుపల్లె అనుసయ గత మూడు రోజుల నుంచి కురుస్తున్న భారీ వర్షానికి ఇల్లు కూలిపోయిన విషయానికి మోహన్ యువసేన టీ ద్వారా తెలుసుకొని వారి ఇంటికి వచ్చి వారి సమస్యలు తెలుసుకు కొని వారి కుటుంబానికి భరోసాగా ఉంటానని అదేవిధంగా 5,000 రూపాయలు నగదుగా దానితోపాటు నిత్యవసర సరుకులు ఉప్పు, సబ్బు . పప్పులు, 25 కేజీ ల బియ్యం, అందజేయడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో అక్కన్నపేటకు చెందిన పాపయ్య గారి నరసింహులు,కమ్మరి ప్రభాకర్,కల్వకుంట సొసైటీ డైరెక్టర్,మహిపాల్,కిషన్ నాయక్, సమ్మ నాయక్,శీను నాయక్, ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

# పంట నష్టం అంచనా వేసి ప్రభుత్వానికి నివేదించాలి



తెలంగాణ కెరటంబాల్కొండ నియోజకవర్గం ప్రతినిధి సెప్టెంబరు 5 : ఇటీవల కురిసిన భారీ వర్షాల నేపథ్యంలో నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గ%శీ%లో మాజీ మంత్రి బాల్కొండ ఎమ్మెల్యే ఆయా మండల కేంద్రాల్లో, ఆయా గ్రామాల్లో సందర్శించి పర్యటించి,పరిస్థితులపై ప్రభుత్వ రెవెన్యూ,ఇరిగేషన్ మరియు వ్యవసాయ శాఖ, ఇతరత్రా వివిధ శాఖల అధికారులతో మండల కేంద్రమైన బాల్కొండ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో మాజీ మంత్రి బాల్కొండ ఎమ్మెల్యే సమీక్ష సమావేశం నిర్వహించారు.హాజరైన ఆర్డీవో రాజగౌడ్ , భీంగల్ ఏ. డి. ఏ.శ్రీనివాస రాజు, అన్ని మండల తహశీల్దార్లు,ఇరిగేషన్ డీ.ఈ. సురేష్,ఏ.ఈ లు, వివిధ వివిధ మండలాల వ్యవసాయ శాఖ అధికారులు, పలు శాఖల అధికారులు సమీక్షసమావేశంలో పాల్గొన్నారు.ఈ సమీక్ష సమావేశంలో మాజీ మంత్రి బాల్కొండ వేముల ప్రశాంత్ రెడ్డి,ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల నియోజకవర్గములో పరిస్థితిని ఎమ్మెల్యే వేముల అధికారులను అడిగి తెలుసుకున్నారు. చెరువులు,కుంటలు,చెక్ డ్యామ్ లు అన్ని సవ్యంగా ఉన్నాయని ఇరిగేషన్ అధికారులు తెలియజేసారు.నియోజకవర్గంలో అన్ని చెరువులు పూర్తి స్థాయిలో నిండి ఉన్నందున మళ్ళీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో ఇరిగేషన్ అధికారులు అప్రమత్తంగాఉండాలని,ఎప్పటికప్పుడు చెరువులను పర్యవేక్షించాలని ఎమ్మెల్యే అన్నారు.పంట నష్టం పై వ్యవసాయ అధికారులు వివరాలు తెలుపుతూ మెండోరా మండలము బుస్సాపూర్ లో సుమారు 40 ఏకరాల్లో గ్రౌండ్ నట్ పంట,మరియు వేల్పూర్ మండలము మోతె లో 10 ఎకరాల్లో వరి, పచ్చల నడకుడా గ్రామంలో 5 ఎకరాల్లో మొక్కజొన్న పంట లకు నష్టం వాటిల్లింది అన్నారు..పంట నష్టం పై ప్రభుత్వానికి నివేదిక అందించాలని ఎమ్మెల్యే ఆదేశించారు.పంటలు చేతికొచ్చే సమయం కావున మళ్ళీ వర్షాలు కురిస్తే పంట నష్టం పెరిగే అవకాశం ఉన్నందున రైతులు జాగ్రత్తలు తీసుకునేలా వ్యవసాయ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.ప్రస్తుతము కురిసిన వర్షాలతో బాల్కొండ నియోజకవర్గంలో పెద్దగా ఆస్థి,ప్రాణం నష్టం జరుగలేదు అని రెవెన్యూ అధికారులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా. మోర్తాడ్ మండల కేంద్రం మొండి వాగు ప్రవాహంలో ప్రమాదవశాత్తు గల్లంతు అయ్యి చనిపోయిన కామారెడ్డి కి చెందిన రైతు కూలి వివరాలను ప్రభుత్వానికి నివేదిక అందించాలని అధికారులను ఆదేశించారు.రాబోవు రోజుల్లో ఇంకా వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున అన్నీ శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి ప్రాణ,ఆస్తి నష్టం లేకుండా చూడాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు.

# వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కు ఘన సన్మానం...



తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, సెప్టెంబర్ 05 : కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా ఎన్నికైన శ్రీరాముల అమరేందర్ ను గురువారం మిత్రుల సమక్షంలో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో నేమూరి భూమయ్య, చిలుక శ్రీధర్, బందుకుల మహేష్, బి.విష్ణు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామిలో అవకతవకలపై చర్యలు తప్పవు.




తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 5: బీబీపేట్. ఉపాధి హామీ పథకం పనుల్లో అవకతవకలపై జిల్లా అధికారులకు నివేదిస్తామని, వారి ఆధ్వర్యంలో చర్యలు తీసుకుంటారని ఉపాధి హామీ పథకం సామాజిక తనిఖీ డిఆర్పి, ఎస్ఆర్పి తెలిపారు. బీబీపేట మండలంలో రెండు కోట్ల పైగా ఉపాధి హామీ పథకం పనులపై వివిధ గ్రామాల్లో సామాజిక తనిఖీ నిర్వహించామన్నారు. సామాజిక తనిఖీ మండల వేదిక కార్యక్రమంలో ఆయా అవకతవకలపై తెలియజేస్తున్నామన్నారు. ఆయా గ్రామాల్లో జరిగిన అవినీతి అవకతవకలపై జిల్లా అధికారులకు నివేదికలను అందజేస్తామన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో పూర్ణచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

# ఫిక్సుడ్ డిపాజిట్ల వడ్డీ రేట్ల పెంపు...






సిద్దిపేట:సెప్టెంబర్ 05,(తెలంగాణ కెరటం ) ఒక సంవత్సరం నుంచి రెండు సంవత్సరాల వరకు ఉన్న ఫిక్సుడ్ డిపాజిట్ల పై వడ్డీ రేటు పెంచబడిందని సిద్దిపేట పట్టణంలోని గద్ద బొమ్మ దగ్గర గల సరస్వతీనగర్ బ్రాంచ్ ఏపీజీవీబి మేనేజర్ శివ ప్రసాద్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. సాధారణ పౌరులకు 7.5 శాతం నుండి 7.6 శాతం, వృద్దులకు 8 శాతం నుంచి 8.10 శాతానికి వడ్డీ రేటు పెంచడం జరిగిందని తెలిపారు. ఈ ఆఫర్ ముఖ్యంగా వృద్దులకు, ఎవరికైతే నెల నెలా వడ్డీ పొందాలనుకున్నారో వారికి అద్భుతమైన అవకాశం అన్నారు. ఇంతే కాకుండా, ఇప్పుడు ఏపీజీవీబీ లో తక్కువ ప్రీమియంతోనే మంచి జీవిత బీమా , ప్రమాద బీమా మరియు ప్రధానమంత్రి పథకాలు కూడా లభిస్తాయని తెలిపారు. ఏపీజీవీబీ సరస్వతీనగర్ శాఖ గృహ రుణాలను అతి తక్కువ వడ్డీ కే అందిస్తుందని.. అలాగే ఖాతాదారులకు అన్ని రకముల వ్యాపార రుణాలను, ముద్ర మరియు ప్రధానమంత్రి సబ్సిడీ రుణాలను కూడా అందిస్తుందన్నారు. ఈ ఆఫర్ కేవలం కొన్ని రోజులు మాత్రమే ఉంటుంది కావున కొత్త డిపాజిట్లు చేసి ఖాతాదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మరిన్ని వివరాలకు శివప్రసాద్ – 9440903957 నెంబర్లకు సంప్రదించాలని మేనేజర్ తెలిపారు.

# అధిక వర్షాలకు పంట పొలాల్లో తగిన చర్యలు పాటించాలి



తెలంగాణ కెరటం మర్కుక్ మండల ప్రతినిధి సెప్టెంబర్ 05, సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలంలోని ఇప్పలగూడెం,చేబర్తి గ్రామాలలో అధిక వర్షాల వల్ల దెబ్బతిన్న ప్రత్తి పొలాలను మండల వ్యవసాయ అధికారి డా..టి.నాగేందర్ రెడ్డి పరిశీలించారు.వారు మాట్లాడుతూ నీరు నిలువ వుండే పొలాల్లో అత్యంత వేగంగా పెరిగే ఈ పారా విల్ట్ అనేది ఒక భౌతికమైన రుగ్మత ఆకులు ఎండిపోవడం మరియు రంగుమారడం దీని లక్షణాలని,ఈ తెగులు విస్తరించేకొలది ఆకులు రంగు రాలిపోవడం నుండి ఎరుపు రంగులోకి మారతాయని అన్నారు.పారావిల్ట్ ను "సడెన్ విల్ట్" అని కూడా పిలుస్తారని,ఇది పొలంలో చెదురుమదురుగా కొన్నిప్రాంతాలలో కనిపిస్తుందని,ఇది ఒకే నమూనాలో పొలంలో కనిపించదని,దీని లక్షణాలను ఇతర తెగుళ్ల లక్షణాలకు పోలిక ఉండడం వలన అయోమయానికి గురిచేస్తుందని అన్నారు.ఎండిపోవడం మరియు రంగు మారిపోవడం దీని ముఖ్యమైన లక్షణాలు అని,ఆకులు రంగు కోల్పోవడం నుండి కాంస్య లేదా ఎర్రని రంగులోకి మారతాయి. తరువాత కణజాలం నిర్జీవమవుతుందని,వేగంగా పెరిగే మొక్కలు మరియు అధికంగా పైఆకులు మరియు అధిక మొత్తంలో ప్రత్తి కాయలు వున్న మొక్కలలో ఈ రుగ్మత బాగా అధికంగా ప్రభావం చూపిస్తుందని,కాయలు మరియు ఆకులు ముందుగానే రాలిపోవడం కాయలు విచ్చుకుపోవడం జరుగవచ్చని,మొక్క కోలుకోవచ్చు కానీ దిగుబడి మాత్రం తగ్గుతుందని అన్నారు.పొలంలో నీరు నిలువ ఉండకుండా వుండేవిధంగా సరైన మురుగు నీటి సౌకర్యాన్ని ఏర్పాటుచేసుకోవాలని,ఎదుగుదల దశలలో లేదా పొడి పరిస్థితులలో అవసరమైతే కానీ మొక్కలకు తరచుగా కానీ అధికంగా కానీ నీరు పెట్టవద్దని,పంటను క్రమం తప్పకుండ గమనిస్తూ వుండాలి అని,అధిక పెరుగుదలకు నివారించడానికి అధిక మోతాదులలో ఎరువులను వాడవద్దని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు రజినీకాంత్,విష్ణు వర్ధన్ మరియు రైతులు పాల్గోన్నారు.

# పడగల్ సొసైటీ లో అవినీతి పై విచారణ చేపట్టిన అధికారి మురళి



తెలంగాణ కెరటం బాల్కొండ నియోజకవర్గం ప్రతినిధి సెప్టెంబర్ 5: నిజామాబాద్ జిల్లా వేల్పూర్ మండలం పడగల్ సహకార బ్యాంకులో అవినీతి, అక్రమాలు, తవ్వినకొద్దీ పుట్టగొడుగుల పుట్టుకొస్తున్న పుట్టల తయారయ్యింది. గత కొన్నేళ్లుగా తిష్ట వేసుకున్న ఈ అక్రమాల పుట్ట పై పడిగల్ సొసైటీ విచారణ అధికారిగా నియామకమైన మురళి రహస్యంగా రికార్డులను పరిశీలించడం పట్ల స్థానికులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. స్థానికంగా రైతుల సమక్షంలో, డైరెక్టర్ల సమక్షంలో విచారణ జరిపితే మరిన్ని అవక అవినీతి అక్రమాలు వెలుగు చూసే అవకాశం ఉందని స్థానిక సొసైటీ పరిధిలోని రైతులు పేర్కొంటున్నారు.తీగ లాగితే డొంక కదిలిన చందంగా మారింది. సుమారు గత 20 సంవత్సరాలుగా స్థానిక పాలకులతో కలిసి అధికారులు చేసిన అక్రమాలకు అడ్డు అదుపు లేకుండా పోయింది.నేనంటే.నేను కాదన్నట్టు ఒకరిపై మరొకరు నెట్టి వేసుకునే ప్రయత్నాలు చేస్తున్నారు. దీనిపై అధికారులు క్షేత్రస్థాయిలో సమగ్ర విచారణ జరిపి నిజాలు నిగ్గు తేల్చాల్సిన అవసరం ఉందని స్థానికులుఅభిప్రాయపడుతున్నారు. పడగల్ సహకార అవినీతిపై ఆర్మూర్ డివిజన్ లో తీవ్రమైన చర్చ కొనసాగుతోంది. డివిజన్ లోని గతంలో తాళ్ల రాంపూర్, చౌట్పల్లి ఇటీవల సావెల్ ఇలా చెప్పుకుంటూ పోతే ప్రస్తుతం పడగల్ సహకార సంఘం వంతు వచ్చినట్టయింది. ఉన్నత అధికారులు సహకార సంఘాల్లో జరుగుతున్న అవినీతి అక్రమాలపై నిక్కచ్చిగా విచారణ కొనసాగిస్తే%ౌ% ఈ అవినీతి డొంక పూర్తిగా బట్టబయలవుతుందని స్థానికులు అంటున్నారు. గత నెల క్రితం మాజీ సొసైటీ చైర్మన్ కొట్టాల చిన్నారెడ్డి సదరు అవినీతి అక్రమాలపై ఏకంగా జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేయడంతో విచారణ చేయాల్సిందిగా జిల్లా సహకార శాఖ అసిస్టెంట్ రిజిస్టర్ మురళి ని విచారణ అధికారిగా నియమించారు.పడగల్ సహకార సంఘాన్ని సందర్శించిన విచారణ అధికారి మురళి గత నిన్నటిలోగా సొసైటీ రికార్డులను స్వాధీన పరచాల్సిందిగా ఆదేశించారు. దీంతో ఒక్కసారి ఉలిక్కిపడ్డ స్థానిక కార్యదర్శి తో పాటు చైర్మన్ లు రికార్డులను అప్పగించేందుకు నాన అవస్థలు పడ్డారు. ఓ దశలో పూర్తిస్థాయి రికార్డులు లేకపోవడంతో అవాక్కయ్యారు. పడిగెల సహకార సంఘానికి సంబంధించిన రికార్డులు గతంలో అవినీతి ఆరోపణలు ఎదుర్కొన్న డిసిఓ సింహాచలం వద్ద ఉండడంపై పలు అనుమానాలకు తావిస్తోంది. విచారణ అధికారి సొసైటీలో విచారణ ప్రారంభించిన తర్వాత కూడా సదరు కనుమరుగైన రికార్డుల కోసం డిసిఓ సింహాచలం చుట్టూ స్థానిక సెక్రటరీ మోహన్ తిరుగులాడటంపై అనేక ప్రశ్నలు లేవనెత్తుతున్నాయి.సొసైటీలో ఉండాల్సిన రికార్డులు డిసిఓ కార్యాలయంలో ఉండడం పై సదరు అధికారి వద్ద నుంచి జవాబు కరువైంది.ఎట్టకేలకు రికార్డులు స్వాధీన పరుచుకున్న అధికారి మురళి స్థానికంగా కాకుండా జిల్లా కేంద్రంలో విచారణ జరపడంపై స్థానికులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.దీంతో విచారణ పక్కదారి పట్టే అవకాశం ఉందని భావిస్తున్న స్థానిక రైతులు పడగల్ లోనే విచారణను కొనసాగించాలని డిమాండ్ చేస్తున్నారు

# ఘట్‌కేసర్ స్టేషన్ పరిధిలో నమోదైన కేసులో నిందితుడికి జైలు శిక్ష..

– ఏడాదిన్నర కఠిన కారాగార శిక్ష వేయి రూపాయల జరిమానా..

మేడ్చల్ మల్కాజ్గిరి / ఘట్కేసర్, సెప్టెంబర్ 5 (తెలంగాణ కెరటం) ఘట్‌కేసర్ పోలీసు స్టేషన్ పరిధిలో నమోదైన రోడ్డు ప్రమాదం కేసులో నిర్లక్ష్యంగా వాహనం నడిపి రోడ్డు దాటుతున్న ఒక వ్యక్తిని ఢీ కొట్టి అతని మరణానికి కారణమైన గుర్రం శ్రీనివాస్ అనే నిందితుడిని దోషిగా నిర్ధారిస్తూ ఏడాదిన్నర కఠిన కారాగార శిక్ష వెయ్యి రూపాయల జరిమానా విధించడం జరిగిందని ఎల్ బి నగర్ లోని ఐదవ అదనపు మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ మేడ్చల్ మల్కాజిగిరి న్యాయమూర్తి ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధానికి సహకరించాలి



తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, సెప్టెంబర్ 05 : సింగిల్ యూజ్ ప్లాస్టిక్ పూర్తి స్థాయిలో నిషేధించడానికి దుకాణదారులు, పట్టణ ప్రజలు సహకరించాలని కోరుట్ల మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి కోరారు. మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి ఆదేశాల మేరకు కోరుట్ల పట్టణంలోని ప్లాస్టిక్ ఏజెన్సీలు, కిరాణా షాపులు, హోటల్స్, బేకరీలలో మున్సిపల్ అధికారులు గురువారం తనిఖీలు నిర్వహించారు. వారు వినియోగిస్తున్న సింగిల్ యూస్ ప్లాస్టిక్ ను స్వాధీన పరుచుకొని 5,500/- రూపాయలు జరిమానాలు విధించడంతో పాటు పరిశుభ్రతను తనిఖీ చేశారు. అనంతరం బట్ట సంచుల వాడకంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి మాట్లాడుతూ దుకాణదారులందరూ ట్రేడ్ లైసెన్స్ తీసుకోవాలని లేని యెడల భారీ జరిమానాలు విధించడంతో పాటు వాటిని సీజ్ చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ బాలే అశోక్, జూనియర్ అసిస్టెంట్ ఆకు అంజయ్య, ప్రసాద్, రమేష్, రాజు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# బాల్కొండ నియోజకవర్గంలో పర్యటించిన మాజీమంత్రి ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి



తెలంగాణ కెరటం బాల్కొండ నియోజకవర్గం ప్రతినిధి సెప్టెంబర్ 5: నిజామాబాద్ జిల్లా వేల్పూర్ కమ్మర్ పల్లి, పలు మండల కేంద్రాల్లో, గ్రామాల్లో గురువారం రోజున మాజీ మంత్రి బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి సుడిగాలి పర్యటన చేపట్టారు. బాల్కొండ నియోజకవర్గం లో గల వేల్పూర్ రామన్నపేట్ మధ్యలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఆర్ అండ్ బి.రోడ్ తెగిపోయింది. కమ్మర్ పల్లి మండలం కోన సముందర్ ఆమీర్ నగర్ గ్రామాల మధ్య గల పి.ఆర్. రోడ్ ఇటీవల చూసిన భారీ వర్షాలకు కొట్టుకుపోయింది. భారీ వర్షాల వల్ల కూలిపోయిన కల్వర్టులను, ధ్వంసం అయినా రోడ్లను, పలు మండలాల్లో మాజీ మంత్రి బాల్కొండ ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి సందర్శించి పరిశీలించారు. అనంతరం ఆయన సంబంధిత పంచాయతీరాజ్ శాఖ, ఆర్ అండ్ బి శాఖ అధికారులతో మాట్లాడారు. భారీ వర్షాల వల్ల కూలిపోయిన కల్వర్టులు, తెగిపోయిన రోడ్లను సంబంధిత అధికారులు వెంటనే నూతన పనులు చేపట్టి ప్రజల రాకపోకలకు సౌకర్యం కల్పించాలని మాజీ మంత్రి బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి జిల్లా, డివిజన్, మండల అధికారులను ఆదేశించారు. బాల్కొండ నియోజకవర్గంలోని పరిస్థితిని ఆర్. అండ్. బి. పంచాయతీరాజ్ శాఖ మంత్రుల దృష్టికి పరిస్థితిని తీసుకు వెళ్తానన్నారు.

అధికారులు మాత్రం పనులను వెంటనే చేపట్టాలని మాజీ మంత్రి బాల్కొండ ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట జిల్లా, డివిజన్, మండల అధికారులు, ఆయా మండలాల తహసిల్దార్లు కమ్మర్ పల్లి డిప్యూటీ ఇంచార్జ్ సుజాత, ఆయా మండలాల, ఆయా గ్రామాల బి. ఆర్. ఎస్. తాజా మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మోర్తాడ్ గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో వృద్ధులకు ఉచిత వైద్య శిబిరం



తెలంగాణ కెరటం బాల్కొండ నియోజకవర్గం ప్రతినిధి సెప్టెంబర్ 5: నిజామాబాద్ జిల్లామోర్తాడ్ మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర కళ్యాణ మండపం హాలులో గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు జక్కం అశోక్ ఆధ్వర్యంలో వృద్ధులకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో వృద్ధులకు ఆయుష్మాన్ ప్రోగ్రాం జిల్లా వైద్యాధికారి వందన, వైద్యులు రాఘవేంద్ర, హెల్త్ స్టాప్ టి. గౌతమ్, కీర్తి, లు వృద్ధులకు చికిత్సలు చేసి, ఉచితంగా మందులను అందజేశారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు జక్కం అశోక్, కడపటి రాజశేఖర్, జక్కం సుభాష్, గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు అన్ని విధాలుగా సహాయ సహకారాలు, భోజన వసతి కల్పించారు.

# ప్రపంచంలోనే విద్యార్థుల భవిష్యత్తును తీర్చి దిద్దే గురువే దైవం



తెలంగాణ కెరటం బాల్కొండ నియోజకవర్గం ప్రతినిధి సెప్టెంబర్ 5: నిజామాబాద్ జిల్లామోర్తాడ్ మండల కేంద్రంలో గల లయన్స్ క్లబ్ కార్యాలయంలో ఉపాధ్యాయుల దినోత్సవం పురస్కరించుకొని మండల మోర్తాడ్ లయన్స్ క్లబ్ అధ్యక్షులు గోపిడి సత్యనారాయణ ఆధ్వర్యంలో ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమాన్ని గురువారం రోజున నిర్వహించారు. లయన్స్ క్లబ్ మోర్తాడ్ వారి ఆధ్వర్యంలో ఆరుగురు ఉత్తమ ఉపాధ్యాయులను గుర్తించి, వారికి పూలమాలలు వేసి, శాలువాలు కప్పి ఘనంగా లయన్స్ క్లబ్ మండల అధ్యక్షులు గోపిడి సత్యనారాయణ, ప్రోగ్రాం చైర్మన్ కొప్పుల రాజశేఖర్, కోశాధికారి పబ్బసంజీవ్, భోగ ఆనంద్, మామిడాల మనోహర్, ఎలాల రాజ్పాల్, చొక్కాయి గంగారెడ్డి, ఏలాల భూమారెడ్డి, కొదురుపాక ప్రవీణ్, రంగు గిరీష్ గౌడ్, హజారి వినోద్, దడివే నవీన్, తీగల రమేష్, ఏలాల మోహన్, కడపటి రాజేశ్వర్, నిమ్మ రాజారెడ్డి పలువురు లయన్స్ క్లబ్ సభ్యులు సెప్టెంబర్ ఐదున డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ పుట్టినరోజున ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 5న ఉపాధ్యాయుల దినోత్సవం పురస్కరించుకొని మోర్తాడ్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షులు గోపిడి సత్యనారాయణ తో పాటు అధ్యక్ష, కార్యవర్గ సభ్యులుమాట్లాడుతూ, తల్లిదండ్రులు తమ పిల్లలకు జన్మనిస్తే, పాఠశాలల్లో చేర్పించిన తర్వాత ఉపాధ్యాయులు తమ పిల్లల, విద్యార్థుల భవిష్యత్తును ప్రపంచంలోనే అత్యుత్తమ శాస్త్రవేత్తలుగా, ఇంజనీర్లుగా, డాక్టర్లుగా, ప్రొఫెసర్లుగా, అత్యుత్తమ ఉన్నత స్థాయిలో తమ పిల్లలు, విద్యార్థులకు విద్య బోధించి ప్రపంచానికి మేధావులుగా అందించే ఉపాధ్యాయులే విశ్వంలో గురువులని ఆయన కొనియాడారు. ప్రతి ఒక్కరు ఉపాధ్యాయులను సన్మానించాలని వారు కోరారు.

# పాములపర్తి లో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు




తెలంగాణ కెరటం మర్కుక్ మండల ప్రతినిధి సెప్టెంబర్ 05, సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం పాములపర్తి గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినం సందర్భంగా ఉపాధ్యాయులు ఎంతో ఉత్సాహంగా ఆటల పోటీలను నిర్వహించుకొని,అనంతరం ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు షేక్ లతి సైదా మాట్లాడుతూ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ వృత్తిని గురించి గుర్తు చేస్తూ ఉపాధ్యాయులలో నూతన ఉత్సాహాన్ని పెంచుతూ,పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థిని విద్యార్థులు,పాఠశాల పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# బహుజనులకు విద్యను అందించిన మొట్టమొదటి ఏకైక ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే



తెలంగాణ కెరటం బాల్కొండ నియోజకవర్గ ప్రతినిధి సెప్టెంబర్ 5 : నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండల కేంద్రంలోని జాతీయ రహదారి పక్కన గల మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద మండల దళిత సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో గురుపూజోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా జ్యోతిబాపూలే సావిత్రిబాయి పూలే దేశంలోనే బహుజనులకు విద్యను అందించిన తొలి మహిళా ఉపాధ్యాయురాలని వారు కొనియాడారు. ముందుగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి జ్యోతిని వెలిగించి, పూలమాలలు వేసి, ఘన నివాళులర్పించారు. సావిత్రిబాయి పూలే వల్లే దేశంలో విద్య మహిళలకు అందించడం వల్లే ఈరోజు అగ్రస్థానంలో నిలిచారని మోర్తాడ్ మండల దళిత సంక్షేమ సంఘం నాయకులు మల్లూరి రాజారాం, అన్నారు ఈ కార్యక్రమంలోజాంబవ చామర్, కటికే శీను, బాబురావు, దంత సంజయ్ కుమార్, మామిడి రాజు తదితరులు పాల్గొన్నారు.

# వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు




తెలంగాణ కెరటం గజ్వేల్ నియోజకవర్గ ప్రతినిధి సెప్టెంబర్ 05, గజ్వేల్ పట్టణంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో గురువారం ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా గజ్వేల్- ప్రజ్ఞాపూర్ వాసవి క్లబ్,వాసవి వనిత క్లబ్,వాసవి యూత్ క్లబ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు శాలువాతో సత్కరించి పూల మొక్క, మెమెంటో అందజేశారు. ఈ సందర్భంగా వాసవి క్లబ్ అధ్యక్షులు జగ్గయ్య గారి శేఖర్ మాట్లాడుతూ మనకు విద్య నేర్పే గురువులు దైవంతో సమానమని,ఉపాధ్యాయులను ప్రతి ఒక్కరూ గౌరవించాలని, వారు చూపిన బాటలో పయనించి విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్- ప్రజ్ఞాపూర్ వాసవి క్లబ్ ప్రధాన కార్యదర్శి సిద్ది నవీన్,వాసవి వనిత క్లబ్ అధ్యక్షురాలు మర్యాద అనిత,జనరల్ సెక్రెటరీ తీరాల పద్మ,పిఆర్ఓ జగ్గయ్యగారి లత,వాసవి యూత్ క్లబ్ అధ్యక్షులు జిల్లా ప్రసాద్,ప్రధాన కార్యదర్శి కొమురవెల్లి సంపత్,కోశాధికారి కాపర్తి సంతోష్ ప్రశాంత్,ఉమేష్,సిరిపురం సత్యనారాయణ పడకంటి రవి,బుస్సా సిద్దేశ్వర్,కాశీనాథ్,ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా ప్రతినిధి 5 ఈరోజు బీసీ కుల గణన చేయాలని జిల్లా కలెక్టర్కు జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు కే యాదగిరి యాదవ్ ఆధ్వర్యంలో మెమోరండం ఇవ్వడం జరిగింది.. ఈ కార్యక్రమానికి రాష్ట్ర బీసీ సంఘం చైర్మన్ గౌరిగి మల్లేష్ యాదవ్ ముఖ్య అతిథిగా విచ్చేసి రాష్ట్రంలో అనేక సంవత్సరాలుగా బీసీలు ఈ కులగనున లేనందున అన్యాయానికి గురైనారన్నారు వెంటనే కులగలనని చేసి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలన్నారు ఈ విషయాన్ని కలెక్టర్ కు విన్నవించగా కలెక్టర్ సానుకూలంగా స్పందించి ప్రభుత్వానికి పంపిస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సంఘం యూత్ అధ్యక్షులు నీల వెంకటేష్ రాష్ట్ర విద్యార్థి విభాగం అధ్యక్షులు జిల్లా పెల్లి అంజి రాష్ట్ర విద్యార్థి విభాగం ప్రధాన కార్యదర్శి రవి యాదవ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సతీష్ శివకుమార్ పాల్గొన్నారు...

# వీక్లీ మార్కెట్ లో పర్సు పోగొట్టుకున్న తెడ్డు అనిత,



తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా క్రైమ్ న్యూస్ ప్రతినిధి సెప్టెంబర్ 5: కామారెడ్డి పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో వీక్లీ మార్కెట్ లో పర్సు పోగొట్టుకున్న తెడ్డు అనిత, పోసానిపేట, రామారెడ్డి కి, ఆమె యొక్క పర్సు నీ అప్పగించడం జరిగింది. అందులో ?3,500/- నగదు, 5తులాల వెండి పట్టగొలుసులు, వెండి కడియం కలదు.. అందుకు గాను ఆమె ఎంతో సంతోషించి పోలీస్ వారికి కృతజ్ఞతలు తెలిపింది...

# బైక్ పైన వెళ్లేటప్పుడు డిగ్రీ మెమోస్ మిస్సింగ్



తెలంగాణ కెరటం సిర్గాపూర్ నారాయణఖేడ్ నియోజకవర్గం ప్రతినిధి న్యూస్ 5 సెప్టెంబర్ సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం సిర్గాపూర్ నా పేరు వాడిత్య రజిత తండ్రి పేరు గోపాల్ నాయక్ నేను ఈ నెల 1వ తారీఖున మా గ్రామం వంగ్దాల్ నుండి సిర్గాపూర్ కు బైక్ మీద బయలు దేరాను మార్గమధ్యలో నా ఒరిజినల్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ డిగ్రీ మెమో పోయింది కావున ఎవరికైనా దొరికిన చో 9491880311ఈ నెంబర్ కు ఫోన్ చేసి ఇవ్వగలరని నా యొక్క మనవి

# గుగ్గిళ్ల లో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు



తెలంగాణ కెరటం బెజ్జంకి ప్రతినిధి సెప్టెంబర్ 05 : మండలంలోని గుగ్గిళ్ల గ్రామంలో శ్రీవాణినికేతన్ పాఠశాలలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినం సందర్భంగా ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల కరెస్పాండంట్ నిమ్మ సుధాకర్ రెడ్డి ని పాఠశాల పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించారు. నిమ్మ సుధాకర్ రెడ్డి పాఠశాల ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు, పాఠశాల పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# బాల్కొండ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి వేడుకలు

తెలంగాణ కెరటం బాల్కొండ నియోజకవర్గం ప్రతినిధి సెప్టెంబర్ 5 : నిజామాబాద్ జిల్లా బాల్కొండ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి వేడుకలను కళాశాల ప్రిన్సిపల్, రజియుద్దిన్, అధ్యాపక బృందం, మహిళా అధ్యాపక బృందం, సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి జ్యోతిని వెలిగించి, పూలమాలలు వేసి, పూజ కార్యక్రమాలు నిర్వహించి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి వేడుకల సందర్భంగా ఉపాధ్యాయ దినోత్సవ ప్రాధాన్యతపై కళాశాల విద్యార్థిని, విద్యార్థులకు ప్రిన్సిపల్ రజీయుద్దీన్ వివరించారు. అంతేకాకుండా విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి ఇతర విద్యార్థిని విద్యార్థులకు విద్యాబోధన గావించడం జరిగింది. బోధించిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్, అధ్యాపక బృందం, విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అన్నదాన వితరణ



తెలంగాణ కెరటం బెజ్జంకి ప్రతినిధి సెప్టెంబర్ 05 : బెజ్జంకి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవంను పురస్కరించుకొని ఇటీవల పునఃప్రారంభించబడిన మండలంలోని పోతారం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం. రమేష్ ను ఘనంగా సన్మానించి, అభినందించడం జరిగింది. అలాగే లయన్స్ క్లబ్ అధ్యక్షులు నారోజు శంకరాచారి గారి కుమారుడు నారోజు సాయిచరణ్ జన్మదినం సందర్భంగా పాఠశాలలోని విద్యార్థులకు అన్నదాన వితరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు నారోజు శంకరాచారి, ప్రధాన కార్యదర్శి బెజుగం విశ్వప్రసాద్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం. రమేష్, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# పదవి ఉన్నా లేకున్నా ప్రజలకు అండగా నేనున్నా



తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా పరిగి ప్రతినిధి 5 మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి పదవిలో ఉన్నా లేకున్నా ప్రజలకు ఇలాంటి ఆపదలు వచ్చినా ముందుండే వ్యక్తి పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి అని మహమ్మదాబాద్ మండల ప్రజలు, బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు, అంటున్నారు. మండల పరిధిలో వెంకటరెడ్డి పల్లి గ్రామంలో బిఆర్ఎస్ కార్యకర్త బోడి వెంకటయ్య అనారోగ్యంతో మరణించిన విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే గురువారం రోజు వెంకటరెడ్డి పల్లి చేరుకొని మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అలాగే గత నెలలో షేక్ పల్లి గ్రామానికి చెందిన మహమ్మద్ హజీమ్ గుండెపోటుతో మరణించారు. ఆ మృతుడికి ఇప్పటివరకు రైతుభీమా రాలేదని తెలుసుకొని హజీమ్ కుటుంబ సభ్యులతో మాట్లాడి సరైన పత్రాలు తీసుకొని వీరికి రైతు భీమా వచ్చేలా చూడాలని మండల వ్యవసాయ అధికారికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి, వెంకటరెడ్డి పల్లి మాజీ సర్పంచ్ లు శమంతకమణి బాలవర్ధన్ రెడ్డి, యువ నాయకులు జోగుకృష్ణగౌడ్ , శ్రీ వర్ధన్ రెడ్డి, ఇప్పలి సాయి, మంగలి శివ, చందు తదితరులు పాల్గొన్నారు.

# గుముడాల గ్రామంలో కులాలకు మతాలకు పార్టీలకుఅతీతంగా గ్రామ దేవతలఆలయాల నిర్మాణాలను పరిశీలిస్తున్న చైర్మన్ రామన్న



తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా పరిగి ప్రతినిధి 5 దళిత వాడలో ఎల్లమ్మ , మైసమా ఆలయాల నిర్మాణపనులు జరుగుతున్న విధానాన్ని పరిశీలించిన గ్రామ దేవతల ఆలయ నిర్మాణ కమిటీ చైర్మెన్ పోరాటాల రామన్న మాట్లాడుతూ గ్రామాల్లో ముఖ్యంగా దళిత వాడలో గ్రామ దేవతలను ఆరాధించుకోవడం అనేది దళితులు తమ ఆరాధ్య దైవంగా తర తరాలుగా విలుచుకుంకుంటున్న ఆదిజాంబవంతునీ వారసులుగా నేటి యువత గ్రామ దేవతలను పూజించుకొని మానసిక,శారీరక ,ఆరోగ్యం శాంతిని పొందాలని , రామన్న అన్నారు గుండాల గ్రామంలో నిర్మిస్తున్న ఆలయాలకు ప్రతిఒక్కరి సహకారం వుండాలనిఆయన కోరారు ఈ కార్య క్రమంలో వైస్ చైర్మన్ %=%. బాలయ్య కమిటీ సభ్యులు, దోమ వెంకటయ్య,కాగ్రే కాశయ్య,చెవిటి అనంతప్ప, తమ్మని బాబు,గుండు లక్ష్మయ్య,దోమ కిష్టప్ప, దోమ మైసప్ప,గ్రామ యువకులు పాల్గొన్నారు...నిర్మాణ పనులు వేగవంతం చేయాలని రామన్న కోరారు.

# తెలంగాణ రాష్ట్ర ఉత్తమ బస్ డిపో మేనేజర్ అవార్డ్ గ్రహీత సాయన్న కు ఘనంగా సన్మానం




తెలంగాణ కెరటం బాల్కొండ నియోజకవర్గం ప్రజలు సెప్టెంబర్ 5 : ఇటీవలే తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ లో తెలంగాణ రాష్ట్ర స్థాయి ఉత్తమ డిపో మేనేజర్ గా అవార్డ్ పొందినటువంటి నిజామాబాద్ జిల్లా కమ్మర్ పల్లి మండల నాగపూర్ గ్రామానికి చెందిన నల్ల సాయన్న కు మండల అంబెద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో గురువారం రోజు కమ్మర్ పల్లి మండల కేంద్రంలో రైతు వేదికలో సన్మాన సభను ఏర్పాటు చేసి ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా మండల అంబెద్కర్ యువజన సంఘం నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర స్థాయి అవార్డ్ గ్రహీత సాయన్న నిజామాబాద్ జిల్లా లోని మారుమూల కమ్మర్ పల్లి మండలం నాగపూర్ గ్రామం నిరుపేద కుటుంబంలో జన్మించి చిన్ననాటి నుండి కష్టపడి చదివి ఈరోజు రాష్ట్ర స్థాయిలో ఉత్తమ డిపో మేనేజర్ గా అవార్డ్ పొందడం మన అందరికి గర్వకారణం,అలాగే మృదు స్వభావి,స్నేహ శైలి సేవతత్పర్యులు,బహుజన వాదీ అయిన సాయన్న తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థలో ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ ఉత్తమమైన ,నాణ్యమైన సేవలు అందించి నిజామాబాద్ 2 డిపో ను అన్ని రంగాలలో అగ్రగ్రామీగ నిలిపినందుకు గాను తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మరియు ఎండి సజ్జనర్ చేతుల మీదుగా అవార్డ్ తీసుకోవడం చాలా అభినందనీయం అని యువకులు అందరూ కూడా సాయన్న ను ఆదర్శంగా తీసుకుని పేదరికాన్ని సాకుగా తీసుకోకుండా మంచిగా చదువుకొని అన్ని అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ అభివృద్ధి దిశలో ప్రయాణించాలని తెలిపారు అలాగే రానున్న రోజుల్లో ఇంకా శాఖాపరంగా ఉన్నత పదవులు పొందాలని ,రాష్ట్ర జాతీయ స్థాయిలో అవార్డులు పొందాలని కోరారు. అనంతరం సంఘ సభ్యులందరి సమక్షంలో పులమలతో శాలువా కప్పి మెమెంటో తో సత్కరించారు సన్మాన గ్రహీత నల్ల సాయన్న మాట్లాడుతూ మండల అంబెద్కర్ యువజన సంగం ఆధ్వర్యంలో నాకు రాష్ట్ర స్థాయి అవార్డ్ వచ్చిన సందర్భంగా ఇంత మంచి సన్మాన సభను ఏర్పాటు చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు మీరు ఆశించిన విదంగా ఇంకా ప్రజలకు నాణ్యమైన సేవలు అందించి మన మండలానికి గ్రామానికి మంచి పేరు తీసుకువస్తానని చెప్పారు,అలాగే నేను ఈ స్థాయిలో ఉండడానికి కృషిచేసిననాతల్లిదండ్రులకు ,స్నేహితులకు ,శ్రేయోభిలాషులకు ఎల్లవేళలా రుణపడి ఉంటానని తెలిపారుఈ కార్యక్రమంలో మండల అంబెద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు సుంకరి విజయ్,గౌరవ అధ్యక్షుడు పాలేపు నర్సయ్య, ప్రధాన కార్యదర్శి సింగరి రాజేశ్వర్,కార్యదర్శి తెడ్డు రమేష్,ఎంపీటీసీ సుధాకర్,ఉప సర్పంచ్ చిన్న గంగారాం క్రియాశీలా కార్యవర్గ సభ్యులు మేకల శ్రీకాంత్, గుగ్రం నరేష్,కిరణ్ ,నరేందర్, లెక్చరర్ సాయన్న,ఆంజనేయులు, క్రాంతి,గంగాధర్,విజయ్ ,బాబురావు,రాజు,వినయ్,అనిల్,రాజేశ్వర్ మురళి తదితరులు పాల్గొన్నారు.

# మండల ఎంపీడీవో గా బాధ్యతలు స్వీకరించిన ఎస్. వెంకటయ్య.



తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (సెప్టెంబర్ 5): గత నెల రోజుల క్రితం నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గం పదర మండల పంచాయతీ అధికారిగా బదిలీ కాబడి వెంకటయ్య పంచాయతీ రాజ్ కమిషనర్ కమిషనర్ ఉత్తర్వుల మేరకు మరియు జిల్లా కలెక్టర్ సీఈఓ ఉత్తర్వుల ప్రకారం గురువారం అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండలం ఎంపీడీవోగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా నూతన ఎంపీడీవో గా బాధ్యతలు చేపట్టిన వెంకటయ్య మాట్లాడుతూ ఉద్యోగ నిర్వహణలో భాగంగా అన్ని శాఖలను సమన్వయం చేసుకుంటూ స్థానిక అధికారులతో కలిసి గ్రామాలలో ఉండే సమస్యలను మరియు ప్రజల యొక్క సమస్యలను అందుబాటులో ఉండి వెంటనే చేపట్టుటకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని అదేవిధంగా మండల పరిధిలోని అందరు ప్రజా ప్రతినిధుల ప్రజల యువకుల మహిళల సహకారంతో మరియు పత్రికా సోదరుల సహకారంతో ప్రజలకు అందుబాటులో ఉండి విధులు నిర్వహిస్తానని తెలియజేయడం జరుగుతుందని అన్నారు. ఈ సందర్భంగా నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన ఎంపీడీవో వెంకటయ్యను ప్రజాప్రతినిధులు కార్యాలయ సిబ్బంది శాలువా కప్పి సన్మానించి స్వాగతం పలికారు.

## ఆదిలాబాద్ జిల్లాలో జరిగిన అత్యాచార అత్యాయత్నానికి నిరసనగా ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం.



తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి సెప్టెంబర్ 5: గత నెలలో ఆదిలాబాద్ జిల్లాలో జరిగిన అత్యాచార హత్యయత్నానికి నిరసనగా ఈరోజు మెదక్ జిల్లా కేంద్రంలోని రాందాస్ చౌరస్తా వద్ద మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు బెండ వీణ ఆద్వర్యంలో ధర్నా రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం చేయడం జరిగింది. ఆగస్టు 31వ తేదీన ఆదివాసీ గిరిజన మహిళ రాఖీ కట్టడానికి వాళ్ళ కుటుంబ సభ్యుల ఇంటికి వెళుతున్న సందర్భంలో ఆటో డ్రైవర్ మగ్దూం ఆ మహిళను ఆటోలో తీసుకెళ్లి ఎవరూ లేని చోటకు ఆమెను తీసుకెళ్లి అత్యాచారం చేసి కొట్టి చంపడం జరిగింది ఆ మహిళ కొన ఊపిరితో గ్రామస్తుల సహకారంతో అదిలాబాద్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ప్రస్తుతం గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నది అర్ధరాత్రి ఒంటరిగా తిరిగిన నాడే ఈ దేశానికి స్వాతంత్రం వచ్చినట్టు లెక్క అని చెప్పిన మహానుభావుల కళ కళ్ల గానే మిగిలింది. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోనికి వచ్చిన తర్వాత మహిళల యొక్క భద్రత కరువైంది అనేకమంది మహిళలను అత్యాచారం చేస్తుంటే ఈ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టుగా ఉన్నది ఈ గిరిజన మహిళపై అత్యాచార హత్యాయత్నం చేసిన మగ్దూపై అట్రాసిటీ కేసు,హత్యాయత్నం కేసు కూడా నమోదు చేయాలని భారతీయ జనతా మహిళా మోర్చా మెదక్ జిల్లా పక్షాన డిమాండ్ చేస్తా ఉన్నాం.ఇట్టి కార్యక్రమంలో బిజెపి మెదక్ జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు బెండ వీణతో పాటు బిజెపి మెదక్ జిల్లా అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్,మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి సంగీత, మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎంఎల్ఎన్ రెడ్డి ,ఓబీసీ మోర్చా రాష్ట్ర నాయకుడు బక్కవారి శివ,పట్టణ అధ్యక్షుడు నాయిని ప్రసాద్,కోశాధికారి విట్టలేష్, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

## నిండు కుండల మారి అలుగు పారుతున్న వెల్టూర్ గ్రామ చెరువు.



తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (సెప్టెంబర్ 5): భూగర్భ జలాలు నిండుకోని మస్తూ బోర్లలో ఊట పట్టాయని గ్రామ రైతులు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు.గత కొన్ని రోజులుగా కురిసిన వర్షాలకు అదేవిధంగా కల్వకుర్తి ఎత్తిపోతల పథకం( కే ఎల్ ఐ) ద్వారా వస్తున్న నీళ్లకు ఉప్పునుంతల మండల పరిధిలో ఉన్న నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గం ఉప్పునుంతల మండలం వెల్టూర్ గ్రామ చెరువు నిండు కుండల మారి బుధవారం మధ్యాహ్నం వరకే అలుగు పారుతుంది. దీంతో రైతన్నలు చెరువు నుండి మత్తడి దుంకడంతో చెరువును సందర్శిస్తూ సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు.చెరువు కింద అన్న దాదాపు ఆయకట్టు పొలం 80 ఎకరాలు వరి సాగు చేశారు. అలుగు పారుతున్న నీళ్లు తీగల కుంటకు చేరుకొని అక్కడినుండి డిండి ప్రాజెక్ట్ లో దుందుభి వాగులో కలుస్తాయని ఈసారి వర్షాలు పుష్కలంగా కురిసాయని రైతులు చెప్పుకొచ్చారు.

## ఝూన్సీ లింగాపూర్, తౌని గండ్ల గ్రామాలలో చెరువులకు బుంగలు.




తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి సెప్టెంబర్ 5: భారీ వర్షాలతో చెరువులకు బుంగలు పడ్డాయి. మెదక్ జిల్లా రామాయంపేట మండలం ఝూన్సీ లింగాపూర్, తౌలిగండ్ల గ్రామాలలోని పెద్ద చెరువు,పులి చేరుకుంట చెరువులకు బుంగలు పడ్డాయి. వెంటనే అప్రమత్తమైన అధికారులు, ఆయా గ్రామాల ప్రజలు, రైతులు చెరువుల వద్దకు చేరుకున్నారు. అనంతరం జెసిబి, ట్రాక్టర్ల సాయంతో చెరువులకు పడ్డ బుంగలను మట్టి పోసి పూర్తి చేయడం జరిగిందని అధికారులు రైతులు తెలిపారు. చెరువులను రైతులు ఎప్పటికప్పుడు పరిశీలించాలని అధికారులు కోరుతున్నారు.

## రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ.

తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (సెప్టెంబర్ 5): నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట పట్టణంలో మిలాద్ ఉన్ నభి ముబారక్ సందర్భంగా గురువారం జమా మసీద్ వద్ద రక్తదాన శిబిరంను ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో అచ్చంపేట మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసు, మసీద్ కమిటీ అధ్యక్షులు సిద్ధిక్ దర్గా కమిటీ అధ్యక్షులు రఫీ , ఖాదర్ కోతక్ ఇతర ముస్లిం మైనార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## మహిళా శక్తి క్యాంటీన్ ఏర్పాటుకు ఎమ్మెల్యే చర్యలు.

తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (సెప్టెంబర్ 5): నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి ఆవరణలో మహిళ స్వయం సహాయక బృందం ఆర్థికంగా బలోపేతం అయ్యేందుకు మహిళా శక్తి క్యాంటీన్ సేవలను ఏర్పాటు చేయడానికి ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ గురువారం ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో మహిళలతో స్థలాన్ని పరిశీలించారు. త్వరలోనే మహిళా సంఘాల చేత క్యాంటీన్ నిర్వహణ కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ తెలిపారు.



## బైక్ పైన వెళ్లేటప్పుడు డిగ్రీ మెమోస్ మిస్సింగ్

తెలంగాణ కెరటం:సిర్గాపూర్ నారాయణఖేడ్ నియోజకవర్గం ప్రతినిధి న్యూస్ 05 సెప్టెంబర్ సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం సిర్గాపూర్ మండల్ లో గల వాంగ్ధల్ గ్రామానికి చెందిన రజిత తండ్రి పేరు గోపాల్ నాయక్ నేను వాంగ్ధల్ గ్రామం నుండి సిర్గాపూర్ వస్తుండగా నా డిగ్రీ మెమో పోయింది కావున ఎవరికైనా దొరికినచో ఈ మొబైల్ నెంబర్ కు ఫోన్ చేయగలరు 9491880311

## అనారోగ్యంతో మృతి చెందిన షేక్ రియాజ్ కుటుంబ సభ్యులను పరామర్శించిన మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందు ప్రియా...



తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 5: కామారెడ్డి పటంలోని దేవుని పల్లి డబుల్ బెడ్ రూమ్ శివార్లో నివాసముంటున్న,షేక్ ముక్తార్,షబాన కుమారుడు, షేక్ రియాజ్ వయసు 21, అనారోగ్యంతో చనిపోగా వెంటనే ఈ విషయం తెలుసుకున్న మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ వారి కుటుంబ సభ్యులకు ఓదార్చి ఈ సందర్భంగా వారికి ఆర్థిక సాయం అందజేశారు మాట్లాడుతూ, వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని మన ఇళ్లలో పరిశుభ్రంగా ఉంచుకోవాలి దోమల నివారణకు మున్సిపాలిటీ చర్యలు చేపడుతుందని తెలియజేశారు....

## ఎస్సీ సర్పంచ్,వార్డ్ నెంబర్ రిజర్వేషన్ ఇవ్వాలని ఎంపీడీవోకు వినతి పత్రం

తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా క్రైమ్ ప్రతినిధి ( సెప్టెంబర్ 05) కొడంగల్ నియోజకవర్గం మద్దూరు మండల పరిధిలోని ఖాజీపూర్ గ్రామంలో గత 20 సంవత్సరాల నుండి ఎస్సీ సర్పంచ్ రిజర్వేషన్ రావడం లేదు. అదేవిధంగా 2014 ఎన్నికలకు ముందు ఎస్సి వార్డ్ నెంబర్లు రెండు ఉండేవి. గత ఎన్నికల్లో కాజీపూర్ ఎస్సీ కాలనీలో ఒకే వార్డ్ నెంబర్ కేటాయించడం జరిగింది. అది కూడా ఎస్సీ కాలానికే వార్డు నెంబర్ కేటాయించారు. ఖాజీపూర్ ఎస్సీ కాలనీలో 500 జనాభా ఉంది ఎస్సీ రిజర్వేషన్ కింద మూడు నుండి నాలుగు వార్డ్ నెంబర్లు, మరియు సర్పంచ్ రిజర్వేషన్ ఎస్సీలకు కేటాయించాలని గ్రామ ప్రజలు కోరారు.ఈ ఎన్నికల్లో అదేవిధంగా ఎస్సీ రిజర్వేషన్ ఉన్న నెంబర్లను బీసీ కాలనీకి కేటాయించాలి బిసి కాలనీకి ఎస్సీ రిజర్వేషన్ కేటాయించాలని బుధవారం రోజు మద్దూర్ ఎంపీడీవో కు వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో %వీ౯ాూ ==% ఉమ్మడి మద్దూర్ మండల అధ్యక్షులు కొడువాటి సాయప్ప, చెల్లెపురం కృష్ణ,కొడువాటి భీమప్ప,కొడువాటి లాలప్ప,మరియు ఖాజీపూర్ ఎస్సీ కాలనీ ప్రజలు పాల్గొన్నారు.



## నాగర్ కర్నూల్ జిల్లా లో గణపతి విగ్రహాలు పెట్టే వారందరూ పక్కాగా ఆన్లైన్లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలి.



తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (సెప్టెంబర్ 5): నాగర్ కర్నూల్ జిల్లా ప్రజలు గణపతి పండుగ సందర్భంగా గణపతి విగ్రహాలను పెట్టేవారు అందరూ పక్కాగా ఈ క్రింద సూచించిన లింకు ద్వారా గణేష్ అప్లికేషన్ యు ఆర్ ఎల్ దరఖాస్తు కోసం హెచ్టిటిపిఎస్// పోలీస్ పోర్టల్ డాట్ గౌట్ డాట్/ ఇండెక్స్. హెచ్టిఎమ్ లింక్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని మొబైల్ ఫోన్ లో ఆన్లైన్లో రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు అని నాగర్కర్నూల్ జిల్లా ఎస్పీ సూచించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఆన్లైన్లో రిజిస్ట్రేషన్ చేసుకోవడం వల్ల నాగర్ కర్నూల్ జిల్లాలో ఎన్ని విగ్రహాలు పెట్టారు. ఎప్పుడెప్పుడు నిమజ్జనాలు జరుగుతాయనేది మాకు క్లియర్ గా తెలుస్తదని అన్నారు. దానికి సంబంధించింది మేము ప్రొటెక్షన్ అనేది ఇవ్వడానికి వస్తుంది అని సూచనలు ఇవ్వడం జరిగింది, విగ్రహాల దగ్గర కరెంట్ ను తీసుకునేటప్పుడు చాలా జాగ్రత్తగా ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రొటెక్షన్ తీసుకొని కరెంట్ ని తీసుకోవాల్సిందిగా జిల్లా ఎస్పీ తెలిపారు , అలాగే గణపతి విగ్రహం దగ్గర ఒక మనిషిని 24 గంటలు అందుబాటులో ఉండే విధంగా పెట్టుకోవాలని ఎలాంటి ఇన్ఫర్మేషన్ ఉన్న అతనికి చేరవేస్తామని తెలిపారు.

## 'సాయి జీనియస్' హై స్కూల్ లో టీచర్స్ డే వేడుకలు



తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, సెప్టెంబర్ 05 : డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతిని పురస్కరించుకుని కోరుట్ల పట్టణంలోని 'సాయి జీనియస్ హై స్కూల్' లో గురువారం టీచర్స్ డేను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 98 మంది పాఠశాల విద్యార్థులు ఉత్సాహంగా ఉపాధ్యాయులుగా బాధ్యతలు నిర్వహించారు. ఈ సందర్భంగా సాయి జీనియస్ హై స్కూల్ కరస్పాండెంట్ మాట్లాడుతూ ఒక ఉపాధ్యాయుడిగా జీవితాన్ని ప్రారంభించిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ దేశంలోనే అత్యున్నతమైన రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి పదవులు నిర్వహించారని తెలిపారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించిన తమ అనుభవాన్ని ఒకరికొకరు పంచుకున్నారు. అనంతరం ఉపాధ్యాయులను విద్యార్థులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ చౌకి రమేష్, ప్రిన్సిపల్ చౌకి సుధా, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పండుగలు ప్రశాంతంగా, శాంతియూతంగా జరుపుకోవాలి





తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 5: గణేశ్ నవరాత్రులు, మిలాద్ ఉన్ నబీ పండుగలు ప్రశాంత వాతవరణంలో జరుపుకోవాలని కామారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్ రెడ్డి కోరారు.గురువారం మున్సిపాలిటీ కార్యాలయంలో శాంతి కమిటీ సభ్యుల, మున్సిపల్, రెవిన్యూ, పోలీస్, ఇరిగేషన్, ట్రాన్స్ కో, ఫైర్ తదితర శాఖల అధికారులతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. కామారెడ్డి పట్టణంలో ఉత్సవాలకు పెట్టింది పేరని, ఏడాది సైతం ప్రశాంత వాతావరణంలో శాంతి యుూతంగా నిర్వహించుకోవాల్లన్నరు.గణేశ్ మండపాల వద్ద ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూసుకోవాలని మండప నిర్వాహకులకు సూచించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా సంబంధిత శాఖల అధికారులు చర్యలు చేపట్టాలన్నారు వినాయక మండపాల ఏర్పాటుకు అనుమతుల విషయంలో సమాచారం అందించాలన్నారు. వినాయక చవితి నిమజ్జనం వరకు పోలీస్ బందోబస్తు పక్కగా ఏర్పాటు చేయాలన్నారు. నిమజ్జన ప్రాంతాల్లో విద్యుత్, ఫైర్, అంబులెన్స్ ఇతర సౌకర్యాలు కల్పించడం జరుగుతుందనీ తెలిపారు. ఇదే సమయంలో మిలాద్-ఉన్-నబీ పండగ కూడా ఉంటుంది కాబట్టి అధికారులు మత పెద్దలు పరస్పర అవగాహన సహకారంతో ముందుకు వెళ్లాలన్నారు ఈ కార్యక్రమంలోజిల్లా పోలీస్, రెవెన్యూ, విద్యుత్, మున్సిపల్ అధికారులు కామారెడ్డి పట్టణ కౌన్సిలర్లు, పాత శివ కృష్ణమూర్తి,అనూష ప్రసన్న, చాట్ల వంశీకృష్ణ,మోటూరి శ్రీకాంత్, అంజల్ రెడ్డి,మత పెద్దలు, తదితరులు పాల్గొన్నారు....

## 6 నెలల పిల్లలకు తల్లిపాలతో పాటు అనుబంధ ఆహారం తినిపించాలి.



తెలంగాణ కెరటం నాగర్ కర్నూలు జిల్లా ప్రతినిధి, (సెప్టెంబర్ 5): 6 నెలల చిన్నారులకు తల్లిపాలతో పాటు అనుబంధ ఆహారం తినిపించాలని సిడిపిఓ దమయంతి అన్నారు. నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గం లింగాల మండలం దారారం గ్రామంలో గురువారం అంగన్వాడి కేంద్రంలోని ఆరు నెలలు దాటిన చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి సిడిపిఓ దమయంతి హాజరయ్యారు. ఈ సందర్భంగా అంగన్వాడి సూపర్వైజర్ స్వరూప మాట్లాడుతూ 6 నెలల దాటిన పిల్లలకు తల్లిపాలతో పాటు అనుబంధ ఆహారం మొదలు పెట్టాలని, తల్లి రోజు ఆహారంలో ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు, గుడ్లు, పాలు, గింజలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బల్మూర్ ప్రాజెక్ట్ ఐసిడిఎస్ సిడిపిఓ మరియు సూపర్వైజర్ విజయలక్ష్మి,అంగన్వాడి టీచర్, మరియు ఆయాలు, పాల్గొన్నారు.

## పదవ అంగన్వాడి కేంద్రంలో గృహ సందర్శన కార్యక్రమం.



తెలంగాణ కెరటం నాగర్ కర్నూలు జిల్లా ప్రతినిధి (సెప్టెంబర్ 5): ఫాషన్ అభియాన్ లో భాగంగా ఈ నెల సెప్టెంబర్ 1 నుండి 30 వరకు జరుగు పోషణ మాసంలో గురువారం నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణంలోని టంగాపూర్ కాలనీలోని 10వ అంగవాడి కేంద్రం పరిధిలో గృహ సందర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ అమృత మాట్లాడుతూ పోషణ లోపం ఉన్న పిల్లలకు పౌష్టికాహారం ఇవ్వాలని, ఇంటి పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, అంగన్వాడి కేంద్రంలో లభించు గుడ్లు బాలామృతం క్రమం తప్పకుండా పిల్లలకు ఇవ్వాలని వారు సూచించారు. చిన్నారికి ఆరోగ్యపరంగా తగు జాగ్రత్తలు తీసుకోవాలని తల్లి హారికకు సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు సంధ్య, భారతి, సుగుణ, చంద్రకళ,విజయ తదితరులు పాల్గొన్నారు.

# ఏఐతో భవిష్యత్కు బలమైన పునాది

హైదరాబాద్: ప్రపంచ సాంకేతిక రంగంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ను నవతరం కొత్త పుంతలు తొక్కిస్తోందని, సరికొత్త ఆవిష్కరణలే ప్రపంచానికి నవ్య పదాన్ని నిర్దేశిస్తాయని, ప్రజల జీవితాల్లో మార్పులు తెస్తాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఏఐ(ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్)తో భవిష్యత్కు బలమైన పునాది పడుతుందని... కృత్రిమ మేదపై అంతర్జాతీయ సదస్సును హైదరాబాద్ లో నిర్వహిస్తుండడం వల్ల విప్లవాత్మక మార్పులకు నగరం గమ్యస్థానం కానుందని తెలిపారు. హైదరాబాద్ మాదిరిగా మరే నగరమూ ఇందుకు సిద్ధంగా లేదని అన్నారు. హైదరాబాద్ లోని హెచ్ఐసీసీలో రెండు రోజుల పాటు జరిగే ఏఐ గ్లోబ్ సమ్మిట్ గురువారం అట్టహాసంగా ప్రారంభమైంది. సీఎం రేవంత్రెడ్డి సమ్మిట్ను ప్రారంభించారు. ప్రపంచ దిగ్గజ ఐటీ కంపెనీల ప్రతినిధులు, పారిశ్రామికవేత్తలు, ఏఐ నిపుణులు సహా సుమారు రెండు వేల మంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం ఏఐ రోడ్మ్యాప్ను ఆవిష్కరించారు. రాబోయే రెండు, మూడేళ్లలో రాష్ట్రంలో ఏఐ అభివృద్ధికి చేపట్టనున్న 25 కార్యక్రమాలను ఇందులో వివరించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సిటీ పై ఐటీ శాఖ రూపొందించిన ప్రచార చిత్రాన్ని రేవంత్ ఆవిష్కరించారు. కనులపండువగా రూపొందించిన ఈ ప్రచార చిత్రం ఆహూతులను ఆకట్టుకుంది అనంతరం వేదిక పక్కనే ఏర్పాటు చేసిన సుమారు 100 ఏఐ స్టాళ్లను సీఎం ప్రారంభించారు. కార్యక్రమంలో ముఖ్యమంత్రి ప్రసంగిస్తూ.. "నాస్కామ్ సహకారంతో ఏఐ కార్యాచరణ ప్రణాళిక రూపకల్పన జరుగుతోంది. నూతన ఆవిష్కరణల దిశగా పారిశ్రామికవేత్తలు, నిపుణులతో కలిసి రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుంది. అందరం కలిసికట్టుగా సరికొత్త భవిష్యత్ నగరాన్ని (ఫ్యూచర్ సిటీ) నిర్మించుకుందాం. ఇందులో అందరూ భాగస్వాములు కావాలి.సాంకేతికత, ఆవిష్కరణ లేకుండా సమాజంలో ఏ మార్పూ జరగదు. మొదట రైలింజిన్ ఆవిష్కరించిన తర్వాత ప్రపంచ గమనమే పూర్తిగా మారింది. ఇక విమానం ఆవిష్కరణతో ప్రపంచ స్వరూపమే మారిపోయింది. కరెంటు, టీవీ, కంప్యూటర్.. ఇవన్నీ ప్రపంచ గతిని మార్చడంలో కీలక పాత్ర పోషించాయి. టెలివిజన్, కంప్యూటర్లు, ఇంటర్నెట్, మొబైల్ ఫోన్., ఇవన్నీ అందుబాటులోకి రావడం మన తరం చేసుకున్న అదృష్టం. దేశ చరిత్రను పరిశీలిస్తే గతంలో వచ్చిన పారిశ్రామిక విప్లవాన్ని సరిగ్గా అనుసరించలేకపోయాం. భారతదేశ భవిష్యత్ గురించి మనం ఆలోచిస్తే హైదరాబాద్ నగరంలా మరే సిటీ.. పరిశ్రమల



ఏర్పాటుకు సంపూర్ణంగా సిద్ధంగా లేదు. ఇందుకు సంబంధించిన సవాళ్లను స్వీకరించడమే కాదు.. మేము భవిష్యత్ ను సృష్టిస్తాం. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్పై మా చిత్తశుద్ధిని శంకించాల్సిన అవసరం లేదు. ఇప్పటికే చాలా చర్యలు తీసుకున్నాం. ఈ రంగంలో మన భవిష్యత్తు బలమైన పునాది వేయాలనుకుంటున్నాం నాస్కామ్ భాగస్వామ్యంతో.. రాష్ట్రంలో ఏఐ ఫ్రేమ్ వర్క్ ను అమలు చేయడంలో తెలంగాణ ఏఐ మిషన్ మాకు సహకరిస్తుంది. పారిశ్రామిక నిపుణులతో కలిసి ఆవిష్కరణలను ప్రభుత్వం ముందుకు తీసుకెళుతుంది. హైదరాబాద్ను ఏఐ హబ్ గా తీర్చిదిద్దబోతున్నామనేందుకు ఈ సదస్సు నిదర్శనం. ఫ్యూచర్ సిటీకి మీ అందరికీ స్వాగతం" అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. 'ఈరోజు ఉపాధ్యాయ దినోత్సవం. ఇక్కడ చాలామంది ఉపాధ్యాయులున్నారని భావిస్తున్నా' అని పేర్కొంటూ ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. సందడిగా ఏఐ సదస్సు గురు, శుక్రవారాల్లో జరిగే రెండురోజుల సదస్సులో సుమారు 150 మంది ప్రసంగాలుంటాయి. గురువారం నాటి సదస్సు ఎంతో సందడిగా సాగింది. పీఐతో సామాజిక, వ్యక్తిగత ప్రయోజనాలు ఎలా ఉంటాయనేది ఐటీ, పరిశ్రమల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్, సైయెంట్ వ్యవస్థాపకుడు బీవీఆర్ మోహన్రెడ్డి తదితరులు తమ ప్రసంగాల్లో వివరించారు. హైదరాబాద్ సమీపంలో 200 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటు చేయనున్న ఏఐ సిటీలో రెండు కంపెనీలు తమ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ను ప్రారంబించడానికి ఒప్పందాలు కుదుర్చుకున్నట్లు జయేశ్ రంజన్ ప్రకటించారు. ఏఐ సమ్మిట్లో భాగస్వాములైన పలువురిని రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన స్కిల్ యూనివర్సిటీలో ఏఐ సంబంధిత నైపుణ్యాలపై తెలంగాణ ప్రభుత్వంతో ఒప్పందాలు కుదుర్చుకున్న ఎడబ్ల్యూఎస్, మైక్రోసాఫ్ట్ నెక్ట్స్ వేవ్, సౌత్ ఆసియా ఉమెన్ అండ్ టెక్ సంస్థల ప్రతినిధులను వేదికపైకి ఆహ్వానించి సీఎం రేవంత్కు పరిచయం చేశారు. ఈ ఏడాది డిసెంబరు లేదా వచ్చే ఏడాది జనవరి మాసాల్లో స్కిల్ యూనివర్సిటీలో మొదటి బ్యాచ్ను ప్రారంభించనున్నట్లు జయేశ్ రంజన్ పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్, మంత్రి శ్రీధర్బాబు, ఇతర ఉన్నతాదికారులు, పారిశ్రామికవేత్తలందరూ కలిసి ఏఐ స్థాళ్లను సందర్శించారు. ఒక్కో స్టాల్ను చూస్తూ. అందులోని ప్రత్యేకతలను సీఎం. మంత్రి అడిగి తెలుసుకున్నారు. నూతన ఆవిష్కరణలను ప్రదర్శించిన ఔత్సాహికులను అభినందించారు.

# జైనూరు అష్టదిగ్బంధం

జైనూరు/ఆసిఫాబాద్/ఆసిఫాబాద్రూరల్, సెప్టెంబరు 5: జైనూరు మండలానికి చెందిన ఆదివాసీ మహిళపై జరిగిన అఘాయిత్యాన్ని నిరసిస్తూ ఇరువర్గాల మధ్య జరిగిన ఆందోళనలతో జైనూరులో ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. దీంతో అప్రమత్తమైన పోలీసు యంత్రాంగం కట్టుదిట్టమై భద్రతచర్యలను చేపట్టింది. జైనూరు మండలకేంద్రాన్ని పోలీసులు అధీనంలోకి తీసుకున్నారు. 144సెక్షన్ అమలు చేస్తూ కర్ఫ్యూను ప్రకటించారు. రాష్ట్ర అదనపు డీజీ(లాఅండ్అర్డర్) మహేష్ భగవత్, ఐజీ చంద్రశేఖర్, జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే, జగిత్యాల, సిరిసిల్ల, ఆదిలాబాద్ జిల్లాల ఎస్పీలు అశోక్కుమార్, అఖిల్ మహాజన్, గౌస్ ఆలం, జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి, బాలానగర్ డీసీసీ సురేష్కుమార్, వేయిమంది ప్రత్యేకపోలీసులతో పటిష్ఠ బందోబస్తు నిర్వహిస్తున్నారు. జిల్లా కలెక్టర్తోపాటు పోలీసు ఉన్నతాధికారులు ఇరువర్గాల పెద్దలతో వేర్వేరుగా సమావేశాలు నిర్వహించి సంయమనం పాటించాలని కోరారు. జైనూరులో జరిగిన ఘటన నేపథ్యంలో పోలీసులు అప్రమత్తమై అడుగడుగున పికెటింగ్ పాయింట్లను ఏర్పాటు చేసి తనిఖీలు చేపడుతున్నారు. జైనూరు నుంచి ఇటు ఆసిఫా బాద్ అటు ఉట్నూరువైపు ఎవరూ వెళ్లకుండా జైనూరు శివారు ప్రాంతంలో కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేశారు. ఎవరు కూడా ఇళ్ల నుంచి బయటికి రాకుండా ఆంక్షలను విధించారు. 144సెక్షన్ విధించి ఇంటర్నేట్ సేవలను నిలిపి వేశారు. ఆర్టీసీబస్సులు ఈరూట్లలో నడవకపోవడంతో ప్రజలు రాకపోకలకు తీవ్రఇబ్బందులు ఎదుర్కొన్నారు. అత్యవసర పరిస్థితుల్లో ఉట్నూరు, మహరాష్ట్ర మీదుగా వెళ్లాల్సి వచ్చింది. మీడియాను సైతం అనుమతించకుండా అడ్డుకున్నారు. కాగా ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి జైనూరుకు వెళుతున్న క్రమంలో కెరమెరి వద్ద పోలీసులు అడ్డుకొని అక్కడి నుంచి పోలీసుల ఎస్కార్ట్ మధ్య ఎమ్మెల్యే నివాసానికి చేరవేశారు. అలాగే ఎమ్మెల్యే బయటకు వెళ్లకుండా మహిళా పోలీసు సిబ్బందిని పహారాగా ఉంచారు. జైనూరు ఘటనపై పోలీసు యంత్రాంగం అప్రమత్తమైంది. రాష్ట్ర డీజీపీ జితేందర్ అదేశాల మేరకు రాష్ట్ర అదనపు డీజీ(లాఅండ్అర్డర్) మహేష్ ఎం భగవత్, ఐజీ చంధ్రశేఖర్ ఇక్కడే మకాం వేసి పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తు న్నారు. జిల్లా పోలీసు ఉన్నతాధికారులతో పాటు జగిత్యాల, సిరిసిల్ల, ఆదిలాబాద్ జిల్లాల ఎస్పీలు అశోక్కుమార్, అఖిల్ మహజన్, గౌస్ ఆలం, జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి, బాలానగర్ డీసీసీ సురేష్కుమార్, వేయిమంది ప్రత్యేక పోలీ సులతో పటిష్ఠ బందోబస్తు నిర్వహిస్తున్నారు. జిల్లా కలెక్టర్తో పాటు పోలీసు ఉన్నతాధికారులు ఇరువర్గాల పెద్దలతో వేర్వేరుగా సమావేశాలు నిర్వహించి సంయమనం పాటించాలని కొరారు. ఘటనలో జరిగిన ఆస్తినష్టంపై పూర్తి స్థాయి నివేదిక అందించేందుకు కాగజ్నగర్ డీఎస్పీను ప్రత్యేక అధికారిగా నియమించారు. జైనూరులో జరిగిన విధ్వంసంతో ఏజెన్సీలో టెన్షన్, టెన్షన్ నెలకొంది. బుధవారం ఇరువర్గాల మధ్య జరిగిన ఆందోళనలో బాగంగా పెద్ద ఎత్తున ఆస్తినష్టం సంభవించినట్లు తెలుస్తోంది. ఏజెన్సీ మండలాల్లో భయాందోళనలు నెలకొన్నాయి. గతంలో కూడా జైనూరు కేంద్రాంగానే ఇరువర్గాల మధ్య ఘర్షణలు చోటుచేసుకున్న సంఘటనలు ఉన్నాయి. దీంతో రాష్ట్ర ప్రభుత్వం సీరియస్గా తీసుకొని పోలీసు ఉన్నతాధికారులను పంపించి ఇక్కడి పరిస్థితులను చక్కబెట్టె పనిలో పడింది. జైనూరు ఘటనను నిరసిస్తూ మిగతా ఏజెన్సీ మండలాలైన కెరమెరి, వాంకిడి, సిర్పూర్(యు), తిర్యాణి మండలాల్లో ఆదివాసులు బంద్కు పిలుపునిచ్చారు.

కాగజ్నగర్/రెబ్బెన: జైనూరు ఘటన నేపథ్యంలో ప్రభుత్వం జిల్లాలో ఇంటర్నెట్ సేవలను నిలిపివేసింది. దీంతో గురువారం రాత్రి నుంచి ఇంటర్నెట్ సేవలు స్తంభించటంతో ఒక్కసారిగా సమాచారవ్యవస్థ నిలిచిపోయింది. ఆన్లైన్సేవలు లేకపోవటంతో జీఎస్టీ సువిధా సెంటర్, ఆన్లైన్సెంటర్లు, మీ సేవాకేంద్రాలు మూసివేశారు. అలాగే బ్యాంకుల్లో కూడా లావాదేవీలు జరుగలేదు. కాగజ్నగర్: జైనూరు ఘటనలో బాధితురాలికి ప్రభుత్వం రూ.25లక్షల పరిహారం చెల్లించాలని ఎమ్మెల్యే హరీష్బాబు డిమాండ్ చేశారు. గురువారం స్థానికంగా ఆయన మాట్లాడారు. జైనూరులో తరుచూ వివాదాస్పద ఘటనలు జరుగుతున్నా కూడా పోలీసు యంత్రాంగం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నట్టు తెలిపారు. ఈ ఘటనకు బాధ్యుడైన నిందితుడికి కఠిన శిక్షణ విధించాలని డిమాండు చేశారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలన్నారు. సమావేశంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గసభ్యుడు కొంగ సత్యనారాయణ, పట్టణ అధ్య క్షుడు సిందం శ్రీనివాస్, వీరభద్రచారి, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# భూకబ్జాదారుల్లో అలజడి...

కమిషనరేట్ వ్యాప్తంగా భూకబ్జాలు, దౌర్జన్యాలు, మోసాలకు సంబంధించి ఇప్పటి వరకు 2,800పైగా ఫిర్యాదులు అందాయి. ఇందులో 50 కేసులు నమోదు చేసి, 96 మందిని అరెస్టు చేసిన పోలీసులు నిందితులను కటకటాల్లోకి పంపించారు. ఫిర్యాదుల్లో 70 నుంచి 80 శాతం వరకు భూకబ్జాలు, మోసాలకు సంబంధించినవే రావడం కరీంనగర్లో లాండ్ మాఫియా ఇంతకాలం సాగించిన అరాచకాలు ఏ స్థాయిలో ఉన్నాయనేది విషయాన్ని స్పష్టం చేస్తున్నది. భూఆక్రమణలకు గురైన బాధితులెవరైనా నేరుగా తనవద్దకు వచ్చి ఫిర్యాదు చేయవచ్చని చెప్పడంతో ఇప్పటికీ ప్రతిరోజు 30 వరకు ఫిర్యాదులు అందుతున్నాయి. భూ కబ్జాలకు పాల్పడిన నిందితులపై కేసు ఏ విధంగా నమోదు చేయాలి, ఏ విధమైన ఆధారాలు, సాక్ష్యాలు సేకరించాలనే విషయంలో స్వయంగా సీపీ అభిషేక్ మొహంతి ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేస్తున్నారు. విచారణ అధికారులను మార్చుతూ కేసులు, అరెస్టుల విషయం బయటకు రాకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఎంతమందిపై కేసు నమోదైందనే విషయంతోపాటు నిందితుల అరెస్టును కూడా కోర్టులో హాజరుపరిచేవరకు రహస్యంగా ఉంచుతున్నారు. భూకబ్జాలపై ఫిర్యాదులు వెల్లువెత్తడంతో అక్రమార్కులు భయపడుతున్నారు. ఫిర్యాదుదారులతో రాజీ కుదుర్రుచకుంటూ అరెస్టుల నుంచి బయటపడుతున్నారు. దీనికి పోలీసు అధికారులు పరోక్షంగా సహకరిస్తున్నట్లు సమాచారం. ఎందుకటే బాధితులకు న్యాయం జరిగితే చాలన్నట్లుగా పోలీసులు భావిస్తున్నారు. ఇప్పటి వరకు భూకబ్జాలకు సంబంధించిన ఫిర్యాదుల్లో 20 శాతం వరకు రాజీకుదుర్చుకుంటూ ఆక్రమించుకున్న భూములు, ఇతర ఆస్తులను, డబ్బులను ముట్టచెబుతూ వివాదాలను పరిష్కరించుకుంటున్నారు.

# తెలంగాణలో శాశ్వత నివాసితులు స్థానిక కోటా ప్రవేశాలకు అర్హులే

హైదరాబాద్: తెలంగాణలోని మెడికల్, డెంటల్ కళాశాలల్లో చేపట్టనున్న ప్రవేశాల్లో ఈ రాష్ట్రంలో శాశ్వత నివాసం ఉంటున్న స్థానికులకు అవకాశం కల్పించాల్సిందేనని హైకోర్టు స్పష్టంచేసింది. మెడికల్ అడ్మిషన్ల నిబంధనలకు జీవో 33 ద్వారా చేసిన సవరణ 3(ఏ)ను రద్దు చేస్తే... దేశవ్యాప్తంగా ఉన్నవారంతా 85% స్థానిక కోటా కింద ప్రవేశాలు పొందే అవకాశం ఉందని పేర్కొంది. ఈ కారణంగానే ప్రభుత్వం తీసుకొచ్చిన సవరణ జీవోను రద్దు చేయడం లేదని తన 71 పేజీల తీర్పులో పేర్కొంది. అయితే, విద్యార్థుల స్థానికతను నిర్ధారించడానికి ఎలాంటి మార్గదర్శకాలు లేవని, వాటిని రూపొందించే అవకాశాన్ని ప్రభుత్వానికి ఇస్తున్నామంది. ప్రభుత్వం ఆయా నిబంధనలను రూపొందించాక... వాటి ఆధారంగా విద్యార్థుల స్థానిక కోటాను కాళోజీ నారాయణరావు యూనివర్సిటీ నిర్ధారించి, సీట్లను కేటాయిస్తుందని తెలిపింది. ఆలిండియా సర్వీసు ఉద్యోగుల పిల్లలకు మీనాక్షి మాలిక్ కేసులో సుప్రీంకోర్టు వెలువరించిన తీర్పు ప్రకారం స్థానిక కోటా కింద సీట్లను కేటాయించాల్సి ఉందని, దీనికి అడ్వొకేట్ జనరల్ సైతం అంగీకరించారంది. మెడికల్ అడ్మిషన్ల నిబంధనల(2017)ను సవరించి, 3(ఏ) నిబంధనను చేరుస్తూ రాష్ట్ర ప్రభుత్వం జులై 9న జారీచేసిన జీవో నంబరు 33 ను సవాల్ చేస్తూ హైకోర్టులో 53 పిటిషన్లు దాఖలయ్యాయి. వీటిపై సుదీర్ఘ వాదనలను విన్న ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఆలోక్ ఆరాదే, జస్టిస్ జె.శ్రీనివాసరావులతో కూడిన ధర్మాసనం గురువారం తీర్పు వెలువరించింది. పిటిషనర్ల తరపున సీనియర్ న్యాయవాదులు డి.వి. సీతారాంమూర్తి, బి మయూర్రెడ్డి తదితరులు వాదనలు వినిపిస్తూ... "స్థానికత నిబంధనపై గత ఏడాది హైకోర్టు ఇచ్చిన తీర్పునకు విరుద్ధంగా ప్రభుత్వం జీవో జారీ చేసింది. అర్హత పరీక్ష ఇంటర్ తోపాటు వరుసగా నాలుగేళ్లు తెలంగాణలోనే చదివి ఉండాలన్న నిబంధన శాశ్వత నివాసులకు అవకాశం లేకుండా చేస్తుంది. మెరుగైన విద్యాసంస్థలు, ఇతర కారణాలతో ఇతర రాష్ట్రంలో ఇంటర్ చదివిన విద్యార్థులు ఈ జీవో కారణంగా అవకాశం కోల్పోతారు" అని ఆందోళన వ్యక్తంచేశారు. అనంతరం అడ్వొకేట్ జనరల్ ఎ. సుదర్శన్రెడ్డి వాదనలు వినిపిస్తూ... "ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం ప్రకారం ఉమ్మడి రాష్ట్ర ఉన్నత విద్యాసంస్థల్లో తెలంగాణ, ఏపీల విద్యార్థులకు పదేళ్లపాటు సమాన అవకాశాలు కల్పించాలి. ఇది 2014కు ముందు ఏర్పాటైన సంస్థలకే వర్తిస్తుంది. అందుకే విభజన తర్వాత ఏర్పాటైన విద్యాసంస్థల్లో తెలంగాణ వారికే అవకాశం కల్పిస్తూ ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నంబరు 72ను హైకోర్టు. సుప్రీంకోర్టులు సమర్థించాయి. మరోవైపు విభజన జరిగి పదేళ్లు ముగిసిన తర్వాత మెడికల్ అడ్మిషన్ల నిబంధనలకు సవరణ చేయాల్సి వచ్చింది" అని వివరించారు.ఇరుపక్షాల వాదనలను విన్న ధర్మాసనం... "తెలంగాణలో శాశ్వత నివాసం ఉన్నవారికే మెడికల్, డెంటల్ కోర్సుల్లో అడ్మిషన్లు కల్పించడమే. ప్రభుత్వం తీసుకువచ్చిన సవరణ నిబందన (ఏ) ఉద్దేశంగా తెలుస్తోంది. దీని ప్రకారం అభ్యర్థులు నాలుగేళ్లు వరుసగా తెలంగాణాలోనే చదివి ఉండాలి. శాశ్వత నివాసులై ఉండాలి. అంతేగాకుండా అర్హత పరీక్షను తెలంగాణ నుంచే రాసి ఉండాలి. అయితే, ఏవైనా నియమాలను రూపొందించే ముందు... అవి తమ లక్ష్యాలను చేరుకునేలా చూడాలి. తెలంగాణకు చెందిన వ్యక్తి.. నిర్దేశిత అర్హత పరీక్షను ఈ రాష్ట్రం నుంచి రాయలేదన్న కారణంగా అడ్మిషన్ను నిరాకరిస్తే ఆ నిబందన ఉద్దేశం నెరవేరనట్లే. తెలంగాణకు చెందిన వ్యక్తి రాష్ట్రం బయట ఉన్న విద్యాసంస్థలో అర్హత పరీక్ష రాశారనో, బయట నివాసం ఉన్నారనో ప్రవేశాలను తిరస్కరించడం సరికాదు. అయితే, ఒక నిబందనపై వ్యాఖ్యానించే ముందు దాన్ని తీసుకొచ్చిన చట్టసభలకు వాటి గురించి స్పష్టమైన అవగాహన ఉంటుందన్న విషయం మరవొద్దు. చెల్లని చట్టాలను చట్టసభలు ఎప్పుడూ తీసుకురావు. స్థానికులకు అవకాశం కల్పించడానికే రాష్ట్ర ప్రభుత్వం ఈ నిబంధన తీసుకువచ్చింది. ఈ దశలో దీన్ని రద్దు చేస్తే వేశవ్యాప్తంగా ఉన్నవారు తెలంగాణలో మెడికల్ అడ్మిషన్లకు అర్హులవుతారు. అప్పుడు రాష్ట్రంలో శాశ్వత నివాసం ఉంటున్నవారు నష్టపోతారు. ప్రభుత్వం జీవో నంబరు 33తో తీసుకొచ్చిన 3(ఏ) నిబంధన తెలంగాణలో శాశ్వత నివాసం ఉన్నవారికి వర్తించదు. అయితే, స్థానికత నిర్ధారణకు మార్గదర్శకాలు లేనందున వాటిని రూపొందించడానికి ప్రభుత్వానికి అవకాశం ఇస్తున్నాం. అవి రూపొందాక కాళోజీ నారాయణరావు వర్సిటీ స్థానిక విద్యార్థులకు వాటిని అన్వయింపజేసి, సీట్లను కేటాయిస్తుంది" అని తీర్పులో పేర్కొంది.

# 6 వేల పోస్టులతో త్వరలోనే మరో డీఎస్సీ

తెలంగాణ నిరుద్యోగులకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తీపికబురు వినిపించారు. ఇప్పటికే 11 వేల 62 పోస్టులతో డీఎస్సీ పరీక్ష నిర్వహించిన రేవంత్ రెడ్డి సర్కార్.. త్వరలోనే మరో డీఎస్సీ నిర్వహించనున్నట్టు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రకటించారు. ఉపాధ్యాయ దినోత్సవంలో హైదరాబాద్లోని రవీంద్రభారతిలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో పాల్గొన్న భట్టి విక్రమార్క.. కీలక ప్రకటన చేశారు. త్వరలో.. 6 వేలకు పైగా పోస్టులతో మరో డీఎస్సీ పరీక్ష నిర్వహిస్తామని ప్రకటించారు. ఇప్పటికే నిర్వహించిన డీఎస్సీ పరీక్ష ఫలితాలను మరో వారం రోజుల్లో విడుదల చేయనున్నట్టు వెల్లడించారు. మరోవైపు.. రాష్ట్రంలో 30 వేల మంది ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించామన్నారు. 45 వేల మంది టీచర్లను ట్రాన్స్ఫర్ చేశామని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. తెలంగాణలో అధికారంలోకి వచ్చిన ఇందిరమ్మ రాజ్యంలో మొదట ఉపాధ్యాయులకే ప్రాధాన్యం ఇచ్చామని డిప్యూటీ సీఎం చెప్పుకొచ్చారు. విద్యావ్యవస్థలో ఏ మార్పులు వచ్చినా మొదట స్వాగతించేది ఉపాధ్యాయులేనని పేర్కొన్నారు. ఉపాధ్యాయులు అభ్యుదయభావంతో ఆలోచించినప్పుడే.. సమాజం మెరుగైన మార్గంలో పయణిస్తుందని వివరించారు. ఈ క్రమంలోనే.. తెలంగాణలో విద్యావ్యవస్థపై తమ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని చెప్పుకొచ్చారు. తెలంగాణలోని అమ్మ ఆదర్శ పాఠశాలలకు 667 కోట్ల రూపాయల నిధులు ఇచ్చామని భట్టి విక్రమార్క తెలిపారు. పాఠశాల స్థాయిలోనే విద్యార్థులకు నైపుణ్య శిక్షణ ఇవ్వాలని తెలిపారు. ఈ క్రమంలోనే.. విద్యార్థులకు మెరుగైన నైపుణ్య శిక్షణ ఇచ్చేందుకు తెలంగాణలో స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తున్నట్టు భట్టి వివరించారు. ఈ యూనివర్సిటీలో విద్యార్థులకు బోధించేందుకు అవసరమైన సిలబస్ను.. ప్రభుత్వం, పారిశ్రామిక వేత్తలతో కూడిన సమన్వయ కమిటీ ద్వారా తయారు చేస్తున్నామని చెప్పుకొచ్చారు.రాష్ట్రంలోని 63 ఐటీఐ కేంద్రాలను అడ్వాన్స్డ్ టెక్నాలజీ హబ్లుగా మారుస్తున్నామని భట్టి విక్రమార్క తెలిపారు. ఉస్మానియా యూనివర్సిటీని 10 ఏళ్లుగా గాలికి వదిలేశారని బీఆర్ఎస్పై విరుచుకుపడ్డారు. ఈసారి ఉస్మానియా యూనివర్సిటీలో మౌలిక వసతుల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం 100 కోట్లు కేటాయించిందని తెలిపారు. ఇదిలా ఉంటే.. ఇప్పటివరకు కేవలం గృహావసరాలకు సంబంధించి 200 యూనిట్ల వరకు ఉచిత కరెంట్ ఇస్తున్న ప్రభుత్వం.. ఇక నుంచి అన్ని ప్రభుత్వ విద్యాసంస్థలకు ఉచిత కరెంట్ ఇవ్వనున్నట్టు ప్రకటించింది.

# విద్యాసంస్థలకు ఉపాధ్యాయ దినోత్సవ కానుక

సంచలన నిర్ణయాలతో దూసుకెళ్తున్న రేవంత్ రెడ్డి సర్కార్.. మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా.. రాష్ట్రంలోని ప్రభుత్వ విద్యాసంస్థలకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం గిఫ్ట్ ప్రకటించింది. తెలంగాణలో ఉన్న విద్యాసంస్థలకు ఇక నుంచి ఉచితంగానే విద్యుత్ సరఫరా చేయనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. ఈ మేరకు.. విద్యుత్శాఖ జీవో కూడా జారీ చేసింది. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 27 వేల 862 విద్యాసంస్థలుండగా.. వాటన్నింటికీ ఇక నుంచి.. ఉచిత విద్యుత్ సరఫరా చేయనున్నట్లు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రకటించారు. ్ర టీచర్స్ డే సందర్భంగా హైదరాబాద్ రవీంద్రభారతిలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో భట్టి విక్రమార్క పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో.. ఉత్తమ ఉపాధ్యాయులకు అవార్డులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన భట్టి విక్రమార్క.. ఉచిత విద్యుత్పై కీలక ప్రకటన చేశారు. మరోవైపు.. ఉపాధ్యాయులకు కాంగ్రెస్ సర్కార్ ప్రాధాన్యత ఇస్తుందని భట్టి విక్రమార్క చెప్పుకొచ్చారు. ప్రస్తుతం కంపెనీల అవసరాలకు అనుగుణంగా నైపుణ్యాలు భోదించే విద్యావ్యవస్థ లేదని అభిప్రాయపడిన భట్టి.. రాష్ట్ర విద్యావ్యవస్థను మారాల్సి ఉందని చెప్పుకొచ్చారు. ఈ క్రమంలోనే.. విద్యార్థుల్లో నైపుణ్యాన్ని పెంచేందుకు "స్కిల్ యూనివర్సిటీ" ఏర్పాటు చేస్తున్నట్టు భట్టి విక్రమార్క తెలిపారు. ఐటీఐలను అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లుగా మారుస్తున్నామన్నారు. ఇంటర్నేషనల్ స్కూళ్లతో పోటీపడే విధంగా.. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులను తీర్చిదిద్దుతున్నామని వివరించారు. గవర్నమెంట్ స్కూళ్లలో ఇంగ్లీష్ మీడియంను పైలట్ ప్రాజెక్టుగా అమలు చేసిన సమయంలో చక్కగా సహకరించారని తెలిపారు. ఉపాధ్యాయులు ఎంత గొప్పవాళ్లయితే సమాజం అంత గొప్పగా తయారవుతుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పేర్కొన్నారు. ఇదిలా ఉంటే.. ఇప్పటికే తెలంగాణలో సామాన్యులకు గృహ జ్యోతి పథకం కింద 200 యూనిట్ల మేర ఉచిత విద్యుత్ అందిస్తోంది రేవంత్ రెడ్డి సర్కార్. 200 యూనిట్ల వరకు కరెంటు వాడుకున్న వారికి విద్యుత్ సిబ్బంది జీరో బిల్లులు జారీ చేస్తున్నారు. అయితే.. ఈ పథకం ఇంకా అమలు కానివారు.. ఇప్పటికి కూడా దరఖాస్తు చేసుకునే అవకాశాన్ని ప్రభుత్వం కల్పించింది. మరోవైపు.. గణేష్ ఉత్సవాల సందర్భంగా కూడా రేవంత్ రెడ్డి సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. గణేష్ మండపాలకు కూడా ఉచిత విద్యుత్ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ ఉచిత విద్యుత్ కోసం.. మండప నిర్వాహకులు దరఖాస్తు చేసుకుంటే.. విద్యుత్ అధికారులే స్వయంగా వెళ్లి.. కనెక్షన్ ఇస్తారని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఈ మేరకు అధికారులకు కూడా ఆదేశాలు జారీ చేశారు.

Edited, Printed Published & Owned by **KUKKLA RAJU**, Printed at: **VARNITHA PRINTING PRESS**, 6 49/99, BEEDI WORKS COLONY, ADLOOR, KAMAREDDY DISTRICT 503111. TELANGANA STATE, Published at 3 22/76, ANNARAM VILLAGE, RAMAREDDY MANDAL, KAMAREDDY DISTRICT 503144, TELANGANA STATE, EDITOR: **KUKKLA RAJU**. **RNI NO TELTEL/2022/82307** Cell: 9032191112 **Email:** telanganakeratamnewspaper@gmail.com https://telanganakeratam.net